

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 38 | శనివారంవారం 08-02-2025 | పేజీలు : 12 | వెల-6


## నిషేధ భూములకు విముక్తి



**22(ఏ) నుంచి 38 వేల ఎకరాల ప్రైవేటు భూములకు స్వేఛ!**

**జగన్ హయాంలో సామాన్య రైతుల భూములకు చెర**

**ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు, రాజకీయ ప్రత్యర్థులే లక్ష్యంగా వికృత క్రీడ**

**కూటమి సర్కారు వచ్చాక వేలాది ఫిర్యాదులు**

**ఆ జాబితా నుంచి తొలగించాలని సీఎం నిర?యం**

**ప్రభుత్వ ప్రయోజనాలతో సంబంధం లేని ప్రైవేటు భూములు 22ఏ నుంచి బయటకు**

**కసరత్తు మొదలు పెట్టిన రెవెన్యూ శాఖ**

2లో



## స్వర్ణాంధ్ర-2047-కు సహకరించండి

అమరావతి/మంగళగిరి ఛీప్ బ్యూరో పల్లె వెలుగు

'వన్ ఫ్యామిలీ.. వన్ ఏఐ ప్రొఫెషనల్.. వన్ ఎంటర్‌ప్రెన్యూర్..' లక్ష్యంతో రూపొందించుకున్న స్వరా?ంధ్ర-2047కు కేంద్ర ప్రభుత్వ సహాయ, సహకారాలు అవసరమని ముఖ్యమంత్రి చంద్ర బాబు కోరారు. రాష్ట్ర సచివాలయానికి తొలిసారిగా వచ్చిన నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు సుమన్ బేరీకి సీఎం చంద్రబాబు శుక్రవారం ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సచివాలయంలో బేరీ బ ౄందం ఆయనతో సమావేశమైంది. ఈ సందరరేగా రాష్ట్రంలో అభివ ృద్ధికి ఉన్న అవకాశాలు, రాష్ట్ర ఆకాంక్షలపై చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో ఇంటికొకరిని ఏఐ నిపుణులుగా తీర్చి దిద్దే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఎంటర్‌ప్రెన్యూర్లను తీర్చిదిద్ది 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను నెలకొల్పేందుకు ప్రణాళికాబద్ధంగా ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఏటా 15 శాతం వ ృద్ధిరేటు సాధించే దిశగా బలమైన ఆర్థిక వ్యవస్థను నెలకొల్పేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఇది అనుకూలమైన సమ యమని పేర్కొన్నారు. విభజన గాయాలు, గత ఐదేళ్లలో మూలధన వ్యయంపై నిర్లక్ష్యం లాంటి ఇబ్బందుల నుంచి గట్టెక్కి రాష్ట్రం బలపడేందుకు నీతి ఆయోగ్ సహకరించాలని కోరారు. హైదరా బాద్ స్థాయి నగరాన్ని పదేళ్ల క్రితమే వదలు కోవడం, పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడటం, గడిచిన ఐదేళ్లలో మౌలిక వసతుల కల్పన లేకపోవడం ఇబ్బందికరంగా పరిణమించాయని వివరించారు. పాలనాపరంగా ఎన్ని ఇబ్బందులు ఎదురవుతున్నా అభివ ృద్ధిలో ముందంజ వేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. దేశంలోనే మూడో అతిపెద్ద సముద్ర తీరం కలిగిన ఏపీలో పోర్టులు, హైవేలతో అతిపెద్ద కనెక్టివిటీ కలిగి ఉందని చెప్పారు.

**15% వృద్ధిరేటు సాధనకు అనుకూల సమయం**

**ఇంటికొకరిని ఏఐ నిపుణులుగా తీర్చిదిద్దుతాం**

**పాలనాపరంగా ఎన్ని ఇబ్బందులు ఎదురవుతున్నా అభివృద్ధిలో ముందంజ వేసేందుకు శ్రమిస్తున్నాం**

**రీజినల్ గ్రోత్ హబ్‌లుగా అమరావతి, తిరుపతి**

**అత్యుత్తమ పాలసీల అమలే ‿ పభుత్వ విధానం**

**నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు బేరీతో భేటీలో సీఎం**

**రాష్ట్రంలో అభివృద్ధికి అవకాశాలపై ప్రజెంటేషన్**



ఉపాధ్యాయుడు రవీంద్ర బాబు

మర్రిపాడు ఫిబ్రవరి 07 పల్లె వెలుగు

## ఆ ఉపాధ్యాయుడి కాళ్ళు ఒత్తితేనే చదువు చెప్తాడంట..

విద్యార్థుల యొక్క జీవితాన్ని మలుపు తిప్పాల్సిన బాధ్యత,కర్తవ్యం ఒక్క ఉపాధ్యాయుడికి మాత్రమే సాధ్యమవుతుంది. క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం విద్యార్థులకు అందించి వారి యొక్క ఉన్నతమైన భవిష్యత్తుకు పునాదిరాళ్లు వేయవలసిన బాధ్యత ఉపాధ్యాయుడిది.. అయితే అందుకు విభిన్నంగా దేవాలయం వంటి పాఠశాలలో పిల్లల చేత ప్రతిరోజు ఆ ఉపాధ్యాయుడు కాళ్లు చేతులు నొక్కించుకుంటూ విద్యార్థులు అంటే ఒక బానిసలు లాగా భావించి నేటి బాలబాలికలే రేపటి పౌరులు అనే సామెతను ప్రాళధోలుతూ ఉపాధ్యాయ వ్యవస్థకు కళంకం తెచ్చే విధంగా వారి చేత గొడ్డు చాకిరీ చేపించుకుంటూ..

**ఆ ఉపాధ్యాయుడి కాళ్ళు ఒత్తితేనే చదువు చెప్తాడంట..**

**ఆ సారు బాత్రూం వెళ్లాలంటే పిల్లలు డబ్బానీళ్లు పట్టుకుని వెళ్లాలంట..**

**చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయుడు పిల్లలను బానిసల్లా చూస్తున్నాడు..**

**మా పిల్లల చేత గొడ్డు చాకిరి చేపించుకుంటున్నాడు.**

**ఉపాధ్యాయుడు రవీంద్ర బాబు పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల డిమాండ్.**

-మిగతా2లో

## క్యారెక్టర్ ఖాళీ.. విలువలు సున్నా!



**జగన్‌పై సోదరి షర్మిల మండిపాటు**

**ఆస్తుల కోసం తల్లికి, చెల్లికి వెన్నుపోటు పొడిచారు**

**సాయిరెడ్డితో బలవంతంగా అబద్ధాలు చెప్పించారు**

**ఏం మాట్లాడాలో 40 నిమిషాలు జగన్ డిక్టేట్ చేశారట**

**జగన్ నైజాన్ని సాయిరెడ్డి అర్థం చేసుకున్నారు**

**ఆయన వద్ద పడ్డ బాధలు నాతో చెప్పుకొన్నారు: షర్మిల**

**అబద్ధాలు చెప్పడం... నిజాలు అని నమ్మించడం జగన్ నైజం**

**అమరావతి,** 'నాయకుడికి క్యారెక్టర్, క్రెడిబిలిటీ' ఉండాలి అని సుద్దులు చెప్పిన వైఎస్ జగన్‌కే విలువలు, విశ్వసనీయత లేవని ఆయన సోదరి, పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ధ్వజమెత్తారు. సొంత తల్లి, చెల్లి, మేనకోడలు, మేనల్లుడికి వెన్నుపోటు పొడిచారని... నీచుడని మండిపడ్డారు. ఆస్తుల కోసం సొంత తల్లిపైనే కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయసాయి రెడ్డికి ఇష్టంలేకపోయినా, ఆయనపై ఒత్తిడి తెచ్చి... తనను తిట్టించా రన్నారు. "జగన్ క్యారెక్టర్ ఖాళీ సీసాలాంటిది. ఆయన క్యారెక్టర్ సున్నా" అని తేల్చేశారు. శు క్రవారం బెంగళూరు నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న షర్మిల మీడియాతో మాట్లాడారు. "జగన్‌కు విశ్వస నీయత, విలువలు ఏమాత్రం లేవు. నీతులు చెబుతారు కానీ పాటించరు. వైఎస్ రాజశేఖర రెడ్డి పేరు చెప్పుకొని జగన్ అధికారంలోకి వచ్చారు. వైఎస్ ఆశయాలనే కాలరాశారు" అని విమర్శించారు. చిన్నాన్న వైఎస్ వివేకానంద రెడ్డిని చంపించింది అవినాశ్ రెడ్డే అని సీబీఐ చెప్పిన తర్వాత కూడా... ఆయనను తన పక్కన కూర్చోబెట్టుకున్నారని ఆక్రోశిం చారు.

**సాయిరెడ్డితో భేటీలో...**

వైసీపీకి రాజీనామా చేసిన అనంతరం విజయసాయిరెడ్డి హైదరాబాద్‌లోని లోటస పాండ్‌లో షర్మిలతో భేటీ అయినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని ఆమె ఇప్పుడు ధ్రువీకరించారు. సాయిరెడ్డితో జరిగిన సమావేశంలో చాలా విషయాలు చర్చకు వచ్చా యని షర్మిల చెప్పారు. "జగన్ సొంత తల్లి మీద కేసు పెట్టించారు. నిజాలు వెల్లడిస్తూ ఆయన కుట్రను నేను బయటపెట్టాను. అయితే... అవన్నీ అబద్ధాలని చెప్పాలంటూ సాయిరెడ్డిపై జగన్ ఒత్తిడి తెచ్చారు. ఆయనే స్వయంగా సాయిరెడ్డికి ఫోన్ చేసి.

-మిగతా2లో

## ఫిబ్రవరి 24 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు... 28న బడ్జెట్!

**ఈసారి 15 రోజుల పాటు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు**

**తొలి రోజున ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం**

**ఈ నెల 27న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ**

**సభకు పూర్తి సబ్జెక్టుతో సిద్ధమై రావాలని మంత్రులకు చంద్రబాబు సూచన**

2లో



ధరణి పోర్టల్‌లో ఉన్న చిన్న లొసుగును అడ్డు పెట్టుకుని సర్కారు ఖజానాకు భారీగా గండి పెడుతున్నారు. ప్రభుత్వానికి రావాల్సిన కోట్లాది రూపాయల ఆదాయాన్ని అధికారులు, ఆపరేటర్లు తమ జేబుల్లో వేసుకుంటున్నారు. దీనిపై తహసీల్దార్ల పర్యవేక్షణ లేకపోవడంతో క్షేత్రస్థాయిలో ఆపరేటర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఒక రైతు తన అనుభవంలో ఉన్న 10 ఎకరాలకు వ్యవసాయ రుణం తీసుకోవాలంటే మార్టిగేజ్ చార్జీ చెల్లించాల్సిన పని లేదు. కేవలం డాక్యుమెంట్ చార్జీతో పంట రుణం పొందవచ్చు. అదే వ్యక్తి తన 10 ఎకరాలు తాకట్టు పెట్టి వాణిజ్య అవసరాలకు రుణం పొందాలంటే భూమి విలువలో మార్టిగేజ్ చార్జి 0.6 శాతం చెల్లించాల్సి ఉంటుంది.

## మార్టిగేజ్ మతలబు!

**పంట రుణంగా వాణిజ్య రుణానికి స్లాట్.. మార్టిగేజ్ విలువ చెల్లించకుండా రిజిస్ట్రేషన్**

**ధరణిలో అధికారులు, ఆపరేటర్ల చేతివాటం**

**ప్రభుత్వ ఆదాయానికి రూ. కోట్లలో గండి**

**ఆడిట్ లేకపోవడంతో అక్రమాలకు అవకాశం**

2లో

# స్వర్ణాంధ్ర-2047కు సహకరించండి

మూడు పారిశ్రామిక కారిడార్లతో తూర్పు ఆగ్నేయాసియాకు రాష్ట్రం గేట్‌వేగా ఉందని వివరించారు. పునరుత్పాదక విద్యుత్, డేటా టెక్నాలజీలో పెట్టుబడులు ఆకర్షించడం అత్యంత సానుకూల అంశాలుగా పేర్కొన్నారు. దేశంలోని నాలుగు గ్రోత్ హబ్‌లలో ఒకటిగా ఉన్న విశాఖ ఎకనమిక్ రీజియన్‌తో పాటు తిరుపతి, అమరావతిని రీజినల్ గ్రోత్ హబ్‌లుగా మలిచేందుకు సహకారం అందించాలని నీతి ఆయోగ్ బృందాన్ని సీఎం కోరారు.


**పది ప్రధాన సూత్రాలకు ప్రాధాన్యం** విజన్-2047లోని పది ప్రధాన సూత్రాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఇండస్ట్రియల్ కారిడార్లు, స్కిల్లింగ్ హబ్‌లు, స్మార్ట్ సిటీలు, మౌలిక వసతుల బలోపేతంలో ఏపీ ప్రభుత్వం, నీతి ఆయోగ్ కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. నదుల అనుసంధానం, పీ4 విధానం ద్వారా పేదరిక నిర్మూలన అమలుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సీ పోర్టులు, ఎయిర్ పోర్టులు ఉన్న తిరుపతి, చెన్నై, నెల్లూరును ట్రై సిటీగా తీర్చిదిద్దితే ప్రగతి పరుగులు పెడుతుందని చంద్రబాబు అన్నారు. అన్ని రకాల రవాణా కనెక్టివిటీ ఉన్న ఈ మూడు నగరాల మధ్య అభివృద్ధికి అత్యుత్తమ అవకాశాలు ఉన్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లో తాను అభివృద్ధి చేసిన జినోమ్ వ్యాలీలో ఇప్పుడు 700 కంపెనీలు కార్యకలాపాలు సాగిస్తున్నాయని, అదే స్ఫూర్తితో రాష్ట్రంలోనూ అత్యుత్తమ పాలసీలు అమలు చేయాలనేది కూటమి ప్రభుత్వ విధానమని వివరించారు. ప్రజా రవాణా సంస్థలో ఉన్న 11వేల డీజిల్ బస్సుల స్థానంలో ఈవీ బస్సులు ప్రవేశపెట్టడంతో పాటు, అన్ని ఆర్టీసీ బస్టాండ్లపై రూఫ్ టాప్ సోలార్ పవర్ యూనిట్ల ఏర్పాటుచేసే యోచన ఉన్నట్లు చంద్రబాబు వెల్లడించారు.

**ఎయిమ్స్ పురోగతిపై సమీక్ష** నీతి ఆయోగ్ వైస్‌చైర్మన్ సుమన్ బేరీ శుక్రవారం మంగళగిరి ఎయిమ్స్‌ను సందర్శించారు. ఎయిమ్స్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి, సంస్థ సాధించిన పురోగతిని సమీక్షించారు. వైద్య విద్య, రోగుల సంరక్షణ సేవలపై ఆయనకు అధికారులు నివేదిక సమర్పించారు. ఓపీడీ నమోదు ప్రక్రియ, రోగులు వేచి ఉండే ప్రాంతాలు, రేడియేషన్, ఆంకాలజీ బ్లాకులను బేరీ పరిశీలించారు. మంగళగిరి ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అహంతెమ్ శాంతా సింగ్, అడ్మినిస్ట్రేషన్స్ డిప్యూటీ డైరెక్టర్ కల్నల్ శశికాంత్ తుమ్మా, అధికారులు పాల్గొన్నారు.

**మీలాంటి నాయకుల వల్లే ప్రజల జీవితాలు మారతాయి**
**చంద్రబాబును ప్రశంసించిన నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు**

సీఎం చంద్రబాబుపై నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు సుమన్ బేరీ ప్రశంసలు కురిపించారు. 30ఏళ్ల క్రితం ఉమ్మడి రాష్ట్ర గవర్నర్‌గా చేసిన రంగరాజన్‌తో కలిసి నాటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబును కలిసిన విషయాన్ని బేరీ గుర్తు చేసుకున్నారు. దేశంలో చాలామంది సీఎంలు ఉన్నా సంస్కరణలను అనుకూలంగా మార్చుకుని ప్రజలకు మేలు చేసిన నాయకుడు మీరేనని ప్రశంసించారు. వాజపేయి హయాంలో నాటి సంస్కరణలను అందిపుచ్చుకుని తీసుకొచ్చిన పాలసీలు ప్రజల జీవితాలను మార్చేశాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు అమలు చేసిన ప్రతి పాలసీ, ప్రతి సంస్కరణ తర్వాత కాలంలో దేశం పాటించిందని బేరీ వ్యాఖ్యానించారు. ఐటీకి ప్రోత్సాహంతో పాటు ఎయిర్‌పోర్టులు, ప్రైవేటు విద్యుత్తు ప్లాంట్లు, పీపీపీ పద్ధతిలో రోడ్లు వంటి అనేక ఆవిష్కరణలకు నాంది పలికారని ప్రశంసించారు. భవిష్యత్తు అవసరాలను గుర్తించి ఆలోచనలు, పాలసీలు అమలు చేసిన నాయకుల వల్లే ప్రజల జీవితాలు మారతాయని, సంస్కరణలు అందిపుచ్చుకున్న ఫలితాలు ఉమ్మడి ఏపీలో కనిపించాయని బేరీ పేర్కొన్నారు.

# ఆ ఉపాధ్యాయుడి కాళ్ళు ఒత్తితేనే చదువు చెప్తాడంట..






ఆ సారు తిన్న ప్లేట్లు కూడా విద్యార్థులే కడగాల్సిన పరిస్థితి..బాత్రూం వెళ్లాలన్నా సరే ఇద్దరు పిల్లలు డబ్బాలతో నీళ్లు పట్టుకుని ఆయన వెంట నడుచుకుంటూ వెళ్లాల్సిన దుస్థితికి విద్యార్థులను దిగజార్చే విధంగా ప్రవర్తిస్తున్నాడు ఓ ఉపాధ్యాయుడు.. ఆయన మరెవరో కాదు.. నెల్లూరు జిల్లా మర్రిపాడు మండల పరిధిలోని కదిరినేనిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న రవీంద్రబాబు. విద్యార్థుల వివరణ మేరకు పాఠశాలలో తమ చేత ప్రతినిత్యం కాళ్లు చేతులు వర్తించుకుంటూ పైపు ఎవరికైనా ఈ విషయం చెప్తే కొడతాను అంటూ బెదిరిస్తూ బాత్రూం వెళ్లేటప్పుడు అల్లా తమ చేత డబ్బాతో నీళ్లు మోపించుకుంటున్నాడని తమ చేత గుడ్డ చాకిరి చేపించుకుంటూ ఆయన తిన్న అన్నం ప్లేటుని తమ చేత కలిగించుకుంటున్నాడని పాఠశాలకు ఆలస్యంగా రావడం తొందరగా వెళ్లడం వంటివి చేస్తున్నాడని బయట ఎవరికైనా చెప్తే కొడతాను అంటూ బెదిరిస్తున్నారని పలుమార్లు విద్యార్థులను కొట్టారని మా పిల్లలను ఎందుకు కొట్టారని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పోయి అడగగా పిల్లలు చదువు సక్రమంగా చదవడం లేదని పొంతన లేని సమాధానాలు చెబుతూ కాలం వెల్లుబుచ్చుతున్నారని పలుమార్లు ఐఏ స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు ఉపాధ్యాయుడు కుమ్మక్కై తమ సమస్యలను కప్పుచ్చుతూ వచ్చారని.. ఇదిలా ఉంటే ఉపాధ్యాయుడికి కొమ్ము కాస్తూ అదే పాఠశాలలోని స్వీపర్ నాగ ప్రమీల అనే స్వీపర్ వత్తాసు పలుకుతుందని ఉపాధ్యాయుడు ఆలస్యంగా పాఠశాలకు వచ్చినా త్వరగా వెళ్లినా అన్ని తానై పిల్లలపై పెత్తనం సాగిస్తూ విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాదని విద్యార్థులు వాపోయారు. ఉపాధ్యాయ వృత్తికి కళంకం తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్న ఆ ఉపాధ్యాయుడు రవీంద్ర బాబు పై జిల్లా స్తాయి ఉన్నతాధికారులు పిల్లల యొక్క ఉన్నతమైన భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తమ బిడ్డల ఉన్నతమైన భవిష్యత్తు సర్వనాశనం చేసే విధంగా దుస్సాహసానికి పాల్పడుతున్నటువంటి ఉపాధ్యాయుడి రవీంద్రబాబుపై కఠినమైన చర్యలు తీసుకొని ఆ ఉపాధ్యాయుని మార్చి వేరొక ఉపాధ్యాయుని కొనసాగించి పిల్లల యొక్క విద్యను మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# క్యారెక్టర్ ఖాళీ.. విలువలు సున్నా!

ప్రెస్‌మీట్ పెట్టాలన్నారు. అందుకు ఆయన నిరాకరించినా... జగన్ ఒప్పుకోలేదు. ఆస్తుల్లో ఇద్దరు బిడ్డలకూ సమానవాటా ఉందని మా తండ్రి జీవించి ఉన్నప్పుడే సాయిరెడ్డి చెప్పారు. తనను వదిలేయాలని సాయిరెడ్డి వేడుకోవడంతో వైవీ సుబ్బారెడ్డితో మాట్లాడించారు. ఆ తర్వాత మళ్లీ సాయిరెడ్డి మీద జగన్ ఒత్తిడి చేశారు. తనకు ఇష్టంలేదని, కుదరదని సాయిరెడ్డి చెప్పినా జగన్ వినిపించుకోలేదు. సాయిరెడ్డి మాట్లాడాల్సిన అంశాలన్నీ స్వయంగా జగన్ నోట్ ఇచ్చారట! ఏం మాట్లాడాలో 40 నిమిషాలు డిక్టేట్ చేశారట" అని షర్మిల వివరించారు. జగన్ నైజం ఏమిటో విజయసాయిరెడ్డి అర్థం చేసుకున్నారని... ఈ విషయాలను ఆయన చెబుతుంటే తనకు చాలా బాధేసిందని, కన్నీళ్లు వచ్చాయని అన్నారు.

**ఇంత దిగజారడమా...** వైఎస్ కుమారుడై ఉండి ఇంతలా దిగజారాలా అని జగన్‌పై షర్మిల మండిపడ్డారు. "క్యారెక్టర్‌లేని జగన్... క్యారెక్టర్ మీద డైలాగులు చెబుతున్నారు. ఆ పదానికి అర్థం కూడా ఆయనకు తెలియదు. తననువదిలేయాలని బతిమలాడిన సాయిరెడ్డిపై ఒత్తిడి చేయడమేనా క్యారెక్టర్?" అని నిలదీశారు. సొంత మేనల్లుడు, మేనకోడలి ఆస్తిని కాజేయాలని జగన్ చూశారని ఆరోపించారు. 'మీరు చేసిన కుట్రలేమిటో ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఆస్తుల కోసం జగన్, ఆయన భార్య ఎంత దిగజారిపోయారో బైబిల్ ముందు కూర్చుని ఆలోచించాలి. అబద్ధాలు ఆడకూడదంటూనే జగన్ అబద్ధాలు చెబుతారు. అవే నిజాలని నమ్మించే ప్రయత్నం చేస్తారు" అంటూ జగన్‌పై ధ్వజమెత్తారు.

**ఇదేనా క్రెడిబులిటీ...** వైఎస్ బీజేపీకి వ్యతిరేకమని... ఇప్పుడు అదే బీజేపీతో జగన్ అక్రమ సంబంధం పెట్టుకున్నారని షర్మిల అన్నారు. వైఎస్ జలయజ్ఞం ప్రాజెక్టులు మొదలు పెట్టగా... వాటిని ఆరు నెలల్లో పూర్తి చేస్తానని జగన్ ప్రకటించారని గుర్తుచేశారు. క్రెడిబిలిటీ ఉంటే ప్రాజెక్టుల జగన్ ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. " నాసిరకం మద్యంతో ప్రజల జీవితాలతో ఆడుకున్నప్పుడు క్రెడిబిలిటీ ఏమైంది? రుషికొండను తొలచి రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టినప్పుడే ఆయన విశ్వసనీయత పోయింది. ఆయనకు క్రెడిబులిటీ లేదు. డబ్బు ఉందనే అహంకారం మాత్రం ఉంది" అని విమర్శించారు.

## మార్టిగేజ్ మతలబు!

ఇక్కడే ఆపరేటర్లు తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఉదాహరణకు.. ఒక మార్టిగేజ్ డాక్యుమెంట్ విలువ రూ.44 లక్షలు ఉందనుకుందాం. దానిపై ఒక రైతు పంట రుణం తీసుకుంటే రూ.50 డాక్యుమెంట్ చార్జి చెల్లిస్తే సరిపోతుంది. అదే, వాణిజ్య రుణం తీసుకుంటే మాత్రం మార్టిగేజ్ విలువలో 0.6 శాతంబీ డాక్యుమెంట్ చార్జీ రూ.50 చెల్లించాల్సి ఉంటుంది. రుణం ఎంత తీసుకున్నా.. డాక్యుమెంట్ విలువపై ఈ మార్టిగేజ్ విలువ 0.6 శాతాన్ని చెల్లించాల్సిందే. అంటే, డాక్యుమెంట్ విలువ రూ.44 లక్షలు అనుకుంటే.. దానికి మార్టిగేజ్ విలువగా రూ.26,400 చెల్లించాల్సి ఉంటుంది. ఇలా వాణిజ్య రుణం తీసుకోవాలంటే ధరణి రిజిస్ట్రేషన్ సమయంలో 'మార్టిగేజ్ వితవుట్ పొజిషన్' అనే ఐఛికాన్ని ఎంపిక చేసి స్లాట్ బుక్ చేసుకోవాలి. అప్పుడు ప్రభుత్వం నిర్దేశించిన రూ.26,450 చెల్లించాల్సి ఉంటుంది. అదే పంట రుణం తీసుకోవాలంటే మాత్రం 'మార్టిగేజ్ డీడ్ బై స్మాల్ ఫార్మర్ ఇన్ ఫేవర్ ఆఫ్ పీఏసీ లేదా గ్రామీణ బ్యాంక్స్, షెడ్యూల్డ్ బ్యాంక్స్' అనే ఐఛికాన్ని ఎంపిక చేసుకోవాలి. అప్పుడు కేవలం డాక్యుమెంట్ చార్జీగా 50 రూపాయలకు మాత్రమే చలానా జెనరేట్ అవుతుంది. సరిగ్గా, ఇక్కడే ఆపరేటర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. వాణిజ్య రుణం తీసుకున్నా దానిని పంట రుణంగా పేర్కొంటున్నారు. మార్టిగేజ్ విలువలో సగానికి సగం నొక్కేస్తున్నారు. ఈ వ్యవహారాన్ని పర్యవేక్షించాల్సిన తహసీల్దార్లు కూడా తమ వాటాలు తీసుకుని వాణిజ్య రుణాలు తీసుకునే వారిని కూడా పంట రుణాల ఖాతాలో చూపి రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తున్నారనే విమర్శలు బలంగా ఉన్నాయి. దీనివల్ల సర్కారు ఆదాయానికి కోట్ల రూపాయల్లోనే గండి పడుతోంది. నిజానికి, ధరణి రిజిస్ట్రేషన్లపై ఏటా ఆడిట్ జరగాల్సి ఉంది. కానీ, ఇప్పటి వరకూ అస్సలు ఆడిట్టే జరగలేదు. ఈ అంశాన్ని పట్టించుకునేవారూ లేరు. దాంతో, ఈ గోల్‌మాల్ వ్యవహారం యధేఛగా సాగిపోతోంది. ధరణిలో రోజుకు 3500 స్లాట్‌లు బుక్ అవుతుండగా.. వాటిలో రిజిస్ట్రేషన్లు 2000 నుంచి 2500 వరకూ జరుగుతున్నాయి. అంటే, రోజుకు ఏ స్థాయిలో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా దీనిపై ఆడిట్ చేస్తే ప్రభుత్వ ఖజానాకు ఎన్ని కోట్ల రూపాయలు నష్టం జరిగిందనేది తెలుతుంది.

**పొరపాటు జరిగితే ఎవరిది బాధ్యత!?** ఒక చిన్న పొరపాటు లేదా ఉద్దేశపూర్వకంగా ఐఛికం తీసుకోవడంలో మార్పు చేస్తే చలానా కట్టాల్సిన సొమ్ములో భారీ తేడా కనిపిస్తోంది. మార్టిగేజ్ విలువకు సంబంధించి ప్రభుత్వం విధించిన రుసుం 0.6 శాతం చెల్లించకుండా కేవలం డాక్యుమెంట్ చార్జి మాత్రమే చెల్లించే వెసులబాటు ఉంది. మరి ఇలాంటి పొరపాటు జరిగితే దానికి ఎవరు బాధ్యత తీసుకోవాలనే విషయమై రెవెన్యూ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రిజిస్ట్రేషన్ సమయంలో సరైన ఆప్షన్ ద్వారా స్లాట్ బుక్ చేశారా లేదా అన్నది సంబంధిత రిజిస్ట్రార్ చూసుకోవాలి. అది వారి బాధ్యత. స్లాట్ బుక్ చేసే సమయంలో ఐఛికాల్లో ఆపరేటర్లే మార్పు చేసినా రిజిస్ట్రార్‌దే బాధ్యత అవుతుంది. ఆడిట్ సమయంలో ఈ విషయాలు వెలుగులోకి వస్తే ఆయన్నే బాధ్యున్ని చేస్తారు. రిజిస్ట్రేషన్ సమయంలో డాక్యుమెంట్‌ను పరిశీలించి కంప్యూటర్ ఆపరేటర్‌కు తగిన జాగ్రత్తలు చెప్పాల్సిన బాధ్యత కూడా రిజిస్ట్రార్ మీదనే ఉంటుంది.

# నిషేధ భూములకు విముక్తి

నాడు వైసీపీ నేతల దౌర్జన్యం, ఒత్తిళ్లతో అన్యాయంగా నిషేధిత జాబితాలోకి చేర్చిన భూములను విడిపించాలన్న ప్రజల డిమాండ్లపై కూటమి సర్కారు సానుకూలంగా స్పందించింది. ప్రభుత్వ ప్రయోజనాలతో సంబంధం లేని ప్రైవేటు భూములకు విముక్తి కల్పించాలని నిర?యించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ మేరకు రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ ఆర్‌పీ సిసోడియాను ఆదేశించినట్లు తెలిసింది. అన్యాయంగా నిషేధిత జాబితాలో చేర్చిన దాదాపు 38 వేల ఎకరాల ప్రైవేటు భూములను చట్టప్రకారం 22(ఏ) నుంచి బయటపడేయటానికి రెవెన్యూశాఖ కసరత్తు మొదలు పెట్టింది. త్వరలో దీనిపై ఉత్తర్వులు ఇచ్చే అవకాశం ఉంది. అదే జరిగితే వేలాది రైతుల భూములు నిషేధిత జాబితా నుంచి విముక్తి పొందనున్నాయి.

**వేలాది ఫిర్యాదులు** రైతులు ప్రాణసమానంగా భావించే భూములను సర్కారే చెరపడితే? వాటిని నిషేధిత జాబితాలో చేరిస్తే? రైతుల పరిస్థితి ఏమిటి? న్యాయం పోరాటం చేయగల స్థోమత ఉన్నవారు కోర్టులకెళతారు. శక్తి లేని వారయితే రాజకీయంగా దారిలోకి వస్తారు. గత జగన్ ప్రభుత్వంలో జరిగిన భూ కక్ష ఇదే. 'భూములను కాపాడుతాం. వాటికి శాశ్వత హక్కు కల్పిస్తాం. ఇదే జగనన్న భూరక్ష పథకం' అంటూ ఆరాటేం చేసిన వైసీపీ సర్కారులో అధికార పార్టీ నేతలు రెచ్చిపోయారు. నాడు వైసీపీ నేతలే అనధికారిక రెవెన్యూ పెద్దలుగా చెలామణి కావడంతో ప్రైవేటు భూములు సైతం నిషేధిత జాబితాలో చేర్చారు. ఏకంగా 38 వేల ఎకరాలను 22(ఏ) జాబితాలో చేర్పించారు. జగన్ సర్కారు ఘోర పరాజయానికి ఇది కూడా ప్రధాన కారణం. కూటమి ప్రభుత్వం వచ్చాక వేలాది ఫిర్యాదులు వస్తున్నాయి. తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ సమస్యను నిశితంగా పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు పరిష్కారానికి చర్యలు చేపట్టారు. జగన్ జమానాలో వైసీపీ నేతలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం రిజిస్ట్రేషన్ చట్టంలోని 22 (ఏ)1(ఏ) సెక్షన్‌ను అడ్డగోలుగా వాడుకున్నారు. గ్రామాలు, పట్టణాల్లో మాట వినని సామాన్యులు, రాజకీయ ప్రత్యర్థులు, ఇతర పార్టీల కార్యకర్తలను అదిరించి, బెదిరించి లొంగదీసుకునేందుకు నిషేధిత జాబితాను దుర్వినియోగం చేశారు. జగన న్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పేరిట సర్కారు భూముల సర్వే చేసింది. సర్వే అనంతరం భూముల రికార్డులు, సరిహద్దులు, ఇతర వివరాలు మారిపోయాయి. దీన్ని అడ్డం పెట్టుకొని వైసీపీ నేతలు తమకు గిట్టనివారి భూములను అన్యాయంగా నిషే?ధిత జాబితాలో పెట్టించి వేధించారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా 38 వేల ఎకరాల భూమిని 22(ఏ)1(ఏ)లో చేర్పించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక భూముల సమస్యలపై ఇటు రెవెన్యూ శాఖకు, అటు రాజకీయ పార్టీలకు వచ్చిన ఫిర్యాదుల్లో నిషేధిత జాబితాకు సంబంధించినవే. ఈ ఫిర్యాదుల మేరకు భూముల డేటా పరిశీలించగా, ఎక్కువగా 90 శాతం ప్రైవేటు భూములను నిషేధిత జాబితా అందులోనూ ఈ కేటగిరిలో చేర్చినవే ఉన్నాయి. నిజానికి ప్రభుత్వ ఆసక్తి ఉన్న భూములంటే.. సరిహద్దు, యాజమాన్య హక్కు, ఇతర లావాదేవీల కారణంగా వివాదం ఉన్న భూములు. వీటిపై క్రయ, విక్రయాలను నిషేధించేందుకే ఈ కేటగిరిలో చేరుస్తారు. ఇందులో ప్రైవేటు భూములు అందులోనూ పట్టాలున్నవి అసలు చేర్చడానికే వీల్లేదు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులకు ఇది తెలియని విషయం కాదు. అయినా వైసీపీ నేతల ఒత్తిళ్లతో సామాన్యుల భూములను అక్రమంగా, అన్యాయంగా నిషేధిత జాబితాలో చేర్చారు. ఇదీ 22(ఏ) ఉద్దేశం (బాక్స్‌లో) రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చట్టం-1908 అమల్లో ఉంది. దీంట్లో 22(ఏ)1(ఏ) అనే సెక్షన్ ఉంది. దీన్నే రెవెన్యూ పరిభాషలో నిషే?ధిత జాబితా అంటారు. ప్రభుత్వం, దాని అనుబంధ సంస్థల భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు నిషే?ధిత జాబితాలో చేరుస్తారు. ఒక్కసారి ఈ జాబితాలో చేర్చిన భూమి ఇక రిజిస్ట్రేషన్ కాదు. కాబట్టి ఎవరూ 22(ఏ)లో ఉన్న భూములను కొని రిజిస్ట్రేషన్ చేసుకోలేరు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వాటి అనుబంధ సంస్థల సొంత భూములు, వాటి ప్రయోజనాలతో సంబంధం ఉన్న భూములను 22(ఏ)(1)లో చేరుస్తారు.



## ఫిబ్రవరి 24 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు... 28న బడ్జెట్!




ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 24 నుంచి జరగనున్నాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగంతో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు తెరలేవనుంది. ఈ నెల 27న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో చర్చ చేపట్టనున్నారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలను మొత్తం 15 పని దినాల పాటు నిర్వహించాలనే యోచనలో కూటమి ప్రభుత్వం ఉంది. మొదటి రోజు బీఏసీ సమావేశం తర్వాత సభ జరిగే రోజుల సంఖ్యపై స్పష్టత రానుంది. ఇక, ఫిబ్రవరి 28న బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో, సభకు పూర్తి స్థాయి సబ్జెక్టుతో సిద్ధమై రావాలని సీఎం చంద్రబాబు మంత్రులకు స్పష్టం చేశారు.

## శాంతిభద్రతల పరిరక్షణ నేరనియంత్రణ లక్ష్యంగా జిల్లాలో విశృతంగా విజిబుల్ పోలిసింగ్....





### రోడ్డు భద్రత నిభందనలపై అవగాహన...నిభందనలు ఉల్లంఘనలపై చర్యలు....

నంద్యాల ప్రతినిధి:- ఫిబ్రవరి 07.పల్లె వెలుగు నంద్యాల జిల్లా వ్యాప్తంగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు మరియు శాంతిభద్రతల పరిరక్షణ,నేర నియంత్రణ లక్ష్యంగా పోలీస్ అధికారులు సిబ్బంది విజిబుల్ పోలిసింగ్ లో భాగంగా రహదారులలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. అక్రమ మద్యం,గంజాయి,మరి ఇతర నిషేదితమైనవి అక్రమ రవాణా జరుగకుండా పూర్తిగా అడ్డుకట్ట వేసే విధంగా వాహనాలను క్షుణంగా తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రహదారులపై,ముఖ్యమైన కుడళ్ళలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. పట్టణ శివారు ప్రాంతాలలో మరియు నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలలో డ్రోన్ ల ద్వారా నిఘా ఉంచి పరిశీలించడం జరిగింది.అనంతరం హెల్మెట్ ధారణ ఆవశ్యకత పై చైతన్యం చేయడంతో పాటు ఓవర్ లోడింగ్, త్రిబుల్ రైడింగ్, డ్రంకన్ డ్రైవ్,సెల్ ఫోన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రత నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకున్నారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ సహకరించాలని రోడ్డు సేఫ్టీ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు.

## జిల్లా వృద్ధిరేటును గణనీయంగా పెంచండి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి:- ఫిబ్రవరి 07 .పల్లె వెలుగు జిల్లా వృద్ధిరేటును గణనీయంగా పెంచేందుకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు జిల్లా యంత్రాంగానికి సంపూర? సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్ని బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో బ్యాంకు మేనేజర్ల జిల్లా ఓరియంటేషన్ వర్క్ షాప్ లో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ సి.విష? చరణ్, యూనియన్ బ్యాంక్ డీజీఎం సురేంద్ర గౌడ్, ఎస్బిఐ రీజనల్ మేనేజర్ సూర్య ప్రకాష్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ వెంకటరమణ, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డీజీఎం ఉమామహేశ్వర రెడ్డి, సీనియర్ మార్కెటింగ్ ఆఫీసర్ కిరణ్ ప్రభు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్ అన్ని బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్లు జిల్లా ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ వ్యవసాయం, అనుబంధ రంగాలు, పర్యాటక రంగం, బలహీన వర్గాల కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన తదితర ప్రాథమిక రంగాలకు అధిక ప్రాధాన్యత నిచ్చి రుణాలు విరివిగా మంజూరు చేయడంలో బ్యాంకర్లు ముఖ్య భూమిక పోషించి జిల్లా వృద్ధిరేటును గణనీయంగా పెంచేందుకు తమ వంతు కృషి చేయాలన్నారు. కోస్టల్ తరహాలో మూడు పంటలు పండించే భూములు నంద్యాల జిల్లాలో ఉన్నాయన్నారు. గోదావరి జలాలను కూడా కృషా? నదికి అనుసంధానం చేసి రాయలసీమ ప్రాంతాన్ని సుభిక్షం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు బ్యాంకర్లు సహకారం అందించడంతోపాటు వ్యాల్యూ ఎడిషన్, బ్రాండ్, మార్కెటింగ్ సౌకర్యం కల్పించడంలో కూడా బ్యాంకర్లు భాగస్వాములు కావాలన్నారు. ఎల్లో ఖర్జూర, ఆవకాడో, ఆయిల్ ఫామ్, సుగంధ అరటి, డ్రాగన్ ఫ్రూట్ తదితర వాణిజ్య పంటలకు జిల్లాలోని భూములు అనుకూలంగా ఉన్నాయని అలాంటి రైతులని ప్రోత్సహించాలన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను ఇచ్చే పంటలకు, స్థిరమైన వ్యవసాయ ఉత్పత్తులకు బ్యాంకర్లు చేయూతనందించాలన్నారు. 70 వేల హెక్టార్లలో రైతులు ఒక పంట మాత్రమే వేసుకొని ఖాళీగా ఉంచుతున్నారని సంబంధిత భూములలో సాగు చేసేందుకు రుణాలు



అందించాలన్నారు. జిల్లాలో ఉన్న 129 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులలో కోటి చేప పిల్లలు పెంచుకునే స్థాయికి జిల్లా రావాలని ఇందుకు బ్యాంకర్లు తోడ్పాటును అందించాలన్నారు. అధిక పాలను ఇచ్చే గేదె కొనుగోలు చేసే పాడి రైతులకు రుణాలు ఇచ్చి సహకరించాలన్నారు. సమన్వయ లోపం ఏర్పడితే లబ్ధిదారులకు నష్టం జరగడంతో పాటు దేశవృద్ధి రేటు కూడా కుంటు పడే అవకాశం ఉందన్నారు.అనంతరం వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు సంక్షేమ శాఖల అధికారులు ప్రభుత్వం కేటాయించిన లక్ష్యాలు, మార్గదర్శక సూత్రాలను బ్యాంకర్లకు వివరించారు.

# శ్రీ కరి ఆసుపత్రి లో లాప్రోస్కోపిక్ సర్జికల్ విభాగం ప్రారంభం





**-ప్రారంభించిన ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి. రవికృష్ణ**
**-లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో శస్త్ర చికిత్సల నూతన విభాగం**

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 07 .పల్లె వెలుగ ):నంద్యాల శ్రీనివాస్ నగర్ మెయిన్ రోడ్డు లో డాక్టర్ విజయ బాబు నిర్వహిస్తున్న శ్రీకరి ఆసుపత్రిలో లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ నరేష్ కుమార్,అనస్థీషియా నిపుణురాలు డాక్టర్ శ్రీ నిజ దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం నూతన లాప్రోస్కోపిక్ మరియు ఎండోస్కోపిక్ శస్త్ర చికిత్సల విభాగం ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవిక ృష? ప్రారంభించారు. ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, నంద్యాల శాంతిరాం ఆస్పత్రి సూపరిం డెంట్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, నంద్యాల డి సి హెచ్ ఎస్ డాక్టర్ జఫరుల్లా, ఐఎంఏ నంద్యాల మాజీ అధ్యక్షురాలు డాక్టర్ వసుధ రాణి, నంద్యాల ఐఎంఎ మహిళా విభాగం గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ నర్మద కన్సల్టేషన్ రూమ్, ఓ పి డి, ఆపరేషన్ థియేటర్ తదితర విభాగాలను ప్రారంభించారు. ఈ సందరరేగా డాక్టర్ రవి క ృష?, డాక్టర్ మధు సూదనరావు, మాట్లాడుతూ నంద్యాలలో డాక్టర్ విజయబాబు గత దశాబ్ద కాలంగా శ్రీకరి ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్నారని, ఈ ఆసుపత్రిలో నూతనంగా డాక్టర్ నరేష్ కుమార్ ,డాక్టర్ శ్రీనిజల ఆధ్వర్యంలో లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సల విభాగం ప్రారంభించడం అభినందనీయమన్నారు. డాక్టర్ నరేష్ లాప్రోస్కోపీ సర్జరీలో మంచి నైపుణ్యం గల వైద్యులని, ఉత్తమ వైద్య సేవలు అందిస్తారని అన్నారు. ఆధునిక వసతులతో ఏర్పాటు చేసిన ఈ విభాగంలో నంద్యాల ప్రాంత ప్రజలకు ఉన్నత స్థాయి వైద్య సేవలు పొందే అవకాశం ఉందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నంద్యాలలో పలువురు స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణుల ఆధ్వర్యంలో అన్ని రకాల ఆధునిక వైద్య సేవలు ఈరోజు వివిధ ఆసుపత్రులలో అందుబాటులోకి వచ్చాయని, గతంలో లాగా నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నంద్యాల లోనే చికిత్సలు పొందవచ్చని అన్నారు. డాక్టర్ నరేష్ మాట్లాడుతూ ప్రజలకు ఉన్నత ప్రమాణాలతో వైద్య సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జఫరుల్లా, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ భార్గవర్ధన్ రెడ్డి,డాక్టర్ విజయబాబు, డాక్టర్ వసుధ రాణి, డాక్టర్ నర్మద,డాక్టర్ జహంగీర్ అధిక సంఖ్యలో నంద్యాల ప్రాంత వైద్యులు పాల్గొన్నారు.






# వేసవిలో నీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి..!






**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**
**మార్చి 20 నాటికి పులివెందుల మున్సిపాలిటీకి సమ ృద్ధిగా నీరు అందాలి**

కడప, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 7 :.పల్లె వెలుగ వేసవిలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటి అవసరాలపై ప్రత్యేక ద ృష్టి సారించి.. తాగునీటి కొరత లేకుండా ముందస్తు ప్రణాళికలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. వేసవిలో పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి అవసరాల సన్నద్ధతపై.. సంబంధిత మున్సిపల్, ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవిని ద ృష్టిలో ఉంచుకుని పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాలకు ఎలాంటి కొరత లేకుండా తాగునీటి సదుపాయం, అలాగే గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నీటి కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. మార్చి 20వ తేదీ లోపు పులివెందుల పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని ప్రాంతాల్లో సమ ృద్ధిగా తాగునీరు అందేలా.. పెండింగ్ లో ఉన్న తాగునీటి సరఫరా పనులను పూర్తి చేయాలన్నారు. అందుకు సంబంధించి చేపట్టాల్సిన పనులకు ప్రతిపాదనలను అందజేసి.. త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా అధిక నీటి ఎద్దడి పరిస్థితులు లేకపోయినప్పటికీ.. ఈ వేసవిలో అన్ని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు సరిపడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళికలను రూపొందించాలని.. ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ, ప్రాంతాల్లో తాగునీటి అవసరాలతో పాటు రూరల్ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి పులివెందుల మున్సిపాలిటీకి తాగునీరందించే పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ వీరన్న, ఈఈ విజయ్ భాస్కర్, పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు, ఈ ఈ చిదానంద రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఈఈ రమణమూర్తి తదితరులు పాల్గోన్నార

# క్రీడాకారులకు నజరానా అందించిన ప్రభుత్వం

**- క్రీడాకారుల తరపున కూటమి ప్రభుత్వానికి క ృతజ్ఞతలు తెలిపిన కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం**

కర్నూలు .పల్లె వెలుగ గత ఏడాది గోవాలో జరిగిన జాతీయ క్రీడలతో పాటు వివిధ క్రీడల్లో జాతీయస్థాయిలో పథకాలు సాధించిన 189 మంది క్రీడాకారులకు మన రాష్ట్ర ప్రభుత్వం 7.91 కోట్ల రూపాయలను నజరాలను మంజూరు చేసింది గత ఏడాది హామీకే పరిమితమైన క్రీడా పురస్కారాలు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చొరవతో శుక్రవారం పథకాలు సాధించిన క్రీడాకారుల ఖాతాల్లో అధికారులు జమ చేయడం జరిగింది జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. ఈ నజరాలను మంజూరు చేయించేందుకు అహర్నిశలుగా క ృషిచేసిన రాష్ట్ర క్రీడా పాలక శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి చైర్మన్ రవి నాయుడుకు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదములు అభినందనలు ఈ రకంగా ప్రభుత్వాలు క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందించినట్లయితే దేశంలోనే మన రాష్ట్ర పేరును ప్రధాన స్థానంలో ఉంచడానికి వీలుంటుందని ఇదే రకంగా భవిష్యత్తులో జరిగే ఎటువంటి క్రీడా పోటీలకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి మనసారా కోరుకుంటూ ఇటీవల గోవాలో జరిగిన జాతీయస్థాయి సెపక్తక్రా క్రీడా పోటీలలో మన రాష్ట్ర క్రీడాకారులు రజిత కాంక్ష పథకాలను సాధించుకు రావడం జరిగిందని వీరికి నారా చంద్రబాబు నాయుడు గారి చొరవతో 27 లక్షల రూపాయలను నగదు ప్రోత్సాహకాలను అందించడం గర్వించదగ్గ విషయమని వీటన్నిటి కారకులైన టువంటి వారికి రాష్ట్ర సెపక్తక్రా సంఘం తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది ఈ సమావేశంలో ఒలంపిక్ అసోసియేషన్ ట్రెజరర్ శ్రీధర్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు, అవినాష్ శెట్టి, నిర్వహణ కార్యదర్శి సునీల్, సభ్యులు ఈశ్వర్ నాయుడు హాజరయ్యారు.



## శ్రీరాముడి జీవితంలో జరిగిన ఈసంఘటన మీకళ్లు తెరిపిస్తుంది.




మంత్రాలయం ఫిబ్రవరి07 పల్లె వెలుగు ఒకసారి ఈ కథనం చదవండి తనవనవాస సమయంలో, విరాధ అనే రాక్షసుడు అడవులకు నిప్పు పెట్టి, జంతువులను మరియు మానవులను తింటూ ముందుకు సాగుతున్నాడు, అతను అడవిలో శ్రీరాముని ఢీకొంటాడు నీకు ప్రాణం కావాలంటే భార్యను, ఆయుధాలను వదిలి పారిపో ఇప్పుడు ఇది ఏమిటి? నిజానికి ఇది రాక్షసత్వమే! మీకేమైనా గుర్తుందా? నీకు బతకాలంటే ఆస్తిని, ఆడవాళ్ళను వదిలి పారిపో 1990, కాశ్మీర్ అది సత్యయుగమైనా, ద్వాపర యుగమైనా, కలియుగమైనా! దయ్యాల ఆత్మ ఒక వ్యక్తిపై ఆధిపత్యం చెలాయించి నప్పుడు, అతను ఈ భాష మాట్లాడతాడు. రాక్షసులు వేరే ప్రపంచంలోని వ్యక్తులు కాదు, ఒక వ్యక్తి డబ్బును మరియు స్త్రీలను దోచుకునే అనాగరిక అలవాటును పెంపొందించుకుంటే, అతను రాక్షసుడిగా మారతాడు వాస్తవానికి, ఇది ఇస్లాం కూడా మరియు ఇస్లామిక్ ప్రజలు %ట% రాక్షసులు ఒకే రకమైన. శ్రీరాముడు చెప్పారు మీలాంటి వారికి చదువు చెప్పేందుకు వచ్చాం. శిక్షనార్థం భవద ృశం. సాధారణ భాషలో చెప్పాలంటే, మీలాంటి వారికి వైద్యం చేయడానికి మేము వచ్చాము. భయం లేదు, సంకోచం లేదు. సోదరభావం లేదు, ఇది న్యాయం యొక్క భావన. అనాగరిక రాక్షసుడు సీత మాత వైపు పరుగెత్తాడు. అవును, ప్రభువు ఏమి చేసాడు? వారితో ఎలా ప్రవర్తించాలో రాముడు నిర?యించుకున్నాడు శతే శతయం సమాచారేత్ దుష్టులను దుష్టత్వంతో ప్రవర్తించండి, ఎలాంటి శాంతింపజేయవద్దు, ఎటువంటి సందేహం లేదు, సంకోచం లేదు. శ్రీరాముడు తన మొదటి బాణంతో అతని రెండు చేతులను నరికేశాడు. కానీ రాక్షసుడు అలా ఆగడు! అతను తన నోరు తెరిచి వారి వైపు కదులుతాడు. అప్పుడు భగవంతుడు తన రెండవ బాణంతో అతని రెండు కాళ్ళను నరికాడు.అయినా అతను ఆగలేదు. పాములా పాకుతూ వాటివైపు కదులు తాడు. ఓడిపోయినా అధర్మం త్వరగా అంతం కాదు. చివరికి ప్రభువు అతని తలను నరికాడు. స్త్రీలను దోచుకునే వస్తువులుగా భావించే ప్రతి రాక్షసుడికి ఇదే ముగింపు కావాలి. అతని శరీర భాగాలన్నీ ఒక్కొక్కటిగా నరికి... వేదనతో అరుస్తూ మెలికలు తిరుగుతూ... ఇది నేను చెప్పడం లేదు. శ్రీ రాముడు ఇలా చేసాడు. మన తప్పు ఏమిటంటే, మనం శ్రీరాముడిని ఎక్కువగా ఆరాధించడం మరియు అతని నుండి ఏమీ నేర్చుకోకపోవడం.

## వివాహ వేడుకల్లోపాల్గొన్న మాజీ యమ్ ,యల్ ,సి. మాజీ యమ్ యల్ ,ఎ



దొర్నిపాడు ఫిబ్రవరి 7 పల్లె వెలుగు మండల కేంద్రమైనదొర్నిపాడు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడుకాకనూరు మనోహర్ రెడ్డి కుమారుడు శ్రీకాంత్ రెడ్డి చాకరాజు వేముల గ్రామానికి చెందిన వైసిపి నాయకుడుభూమా ప్రసాద్ రెడ్డి కుతురు స్వప్నిక రెడ్డి ల వివాహ వేడుకలకు ఆర్లగడ్డమాజీ యమ్ ,యల్ ,సి గంగుల ప్రభాకర్ రెడ్డి మాజీ యమ్ ,యల్, ఎ గంగుల బీజేంద్ర నాథ్ రెడ్డి, భూమా కిషోర్ రెడ్డి లు ఆర్లగడ్డ మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకలకు గురువారంహాజరు అయి నూతన వధూవరులను ఆశీర్వదించారుఈ కార్యక్రమం లో. బత్తుల నాగేశ్వరరావుయాదవ్ భూమా చెంచి రెడ్డి, కాకర్ల మోహన్ నాయుడు, బాచిరెడ్డి లక్ష్మి రెడ్డి, నర్సి రెడ్డి, పి విష?వర్ధన్ రెడ్డి, ఇంజనీర్ శివరామిరెడ్డి, భూమా ప్రతాప్ రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు

## శ్రీ ఆంజనేయ స్వామి ధ్వజస్థంభ ప్రతిష్ట.



బేతంచెర్ల ఫిబ్రవరి 7 పల్లె వెలుగు బేతంచెర్ల పట్టణ పరిధిలో బేతంచెర్ల నుండి నంద్యాల కు పోవు రోడ్డు ప్రక్కన్నే ఉన్న,శ్రీ పలక చింత మాను ఆంజనేయ స్వామి దేవస్థానం లో ఈ నెల 7 వతేది శుక్రవారం ఉదయం నుండి, మహా గణపతి,నవ గ్రహ వాస్తు పూజ, జలాధివాసము మరియు మహా మంగళ హారతి 8 వతేది శనివారం ఉదయం గణపతి హెూమము, నవ గ్రహ వాస్తు హెూమము మరియు మన్యు సూక్త హెూమము నిర్వహింతురు. శనివారం ఉదయం 11 గంటల 43 నిమిషములకు యంత్ర ప్రతిష్ట,ధ్వజ ప్రతిష్ట మరియు మహా పూరా?హుతి హెూమము జరుగును.అనంతరం అన్నదాన కార్యక్రమంను నిర్వహింతురు.పైన తెలిపిన కార్యక్రమాలనన్నియు ధ్వజ స్థంభ దాత కీ.శే.వంకదారి చంద్రశేఖరయ్య కుమారుడు వంకదారి విశ్వేశ్వరయ్య వార్ల సహాయ సహకారంలతో ఈ కార్యక్రమాలు నిర్వహించుట జరుగుతున్నదని, భక్తాధులు అధిక సంఖ్యలో ఈ ధ్వజ స్థంభ ప్రతిష్టలో పాల్గొని శ్రీ ఆంజనేయ స్వామి వారి క ృపకు పాత్రులు కాగలరని దేవ స్థానం కమిటి సభ్యులు కోరారు.

## ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా లక్కు కార్తిక్. ఎన్నిక.




ఆంధ్ర విద్యార్థి సంఘం విశాఖపట్నంలో జనవరి 31, ఫిబ్రవరి 1 తారీకున ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర మహాసభలు లొ నూతన బాధ్యతల నియామకం జరిగింది ఈ నియామకంలో ఆళ్లగడ్డ నియోజకవర్గ నికి ఆంధ్ర విద్యార్థి సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షుడు గా వ్యవహారిస్తున్న కార్తిక్ కి ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి గా ఎన్నుకోవడం జరిగింది రాష్ట్ర కార్యదర్శి కార్తిక్ మాట్లాడుతూ రాష్ట్రం మరియు జిల్లాలో ఆంధ్ర విద్యార్థి సంఘం పని పెంచడానికి క ృషి చేస్తాను అని తెలిపారు నా పైన నమ్మకంతో నాకు రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం కల్పించినటువంటి రాష్ట్ర అధ్యక్షులు అశోక్ రెడ్డి గారికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్ రెడ్డి గారికి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తురక ప్రసాద్ గారికి ధన్యవాదాలు తెలిపారు

పల్లె వెలుగు
శనివారం 08-02-2025

# శ్రీభవనారాయణస్వామి గుడిసర్పవరం.

**మంత్రాలయం ఫిబ్రవరి 07 పల్లె వెలుగు (ప్రతినిధి) :** శ్రీభవనారాయణస్వామి ఈఆలయం కాకినాడ నుండి 5 కిలోమీటర్ల దూరంలో ఉంది. సర్పవరం కథ బ్రహ్మ వైవర్త పురాణంలో వివరించబడింది. గొప్ప సాధువు అగస్త్యముని ఈకథను సౌనాకా మరియు నైమిషా అడవిలోని ఇతర సాధువులకు వివరించాడు. గొప్ప సాధువు కశ్యప కద్రును వివాహం చేసుకున్నాడు, వీరికి వెయ్యి సర్పాలు జన్మించాయి. లార్డ్ ఇంద్రుడి తెల్ల గుర్రం అయిన ఉచాయ్ శ్రావా ఎత్తుకు వెళ్లి ఆలింగనం చేసుకోవాలని కద్రు ఇక్కడ కొడుకులను కోరింది, తద్వారా ఆమె వినాతను తన భర్త యొక్క రెండవ భార్య, ఆమె సేవకురాలిగా చేస్తుంది. కానీ వారు వినటాను మోసగించడం ఇష్టం లేకపోవడంతో వారు తమ తల్లికి అవిధేయత చూపారు. జనమేజయ చేయాల్సిన సర్ప బలిలో వెలిగించిన మంటల్లో తన కుమారులు చనిపోవాలని కద్రు శపించాడు. కద్రు వెయ్యి మంది కుమారులలో, అనంత ధర్మవంతుడు మరియు గొప్పవాడు, విష?వు గౌరవార్థం తపస్సు చేయడానికి అనువైన స్థలాన్ని వెతుక్కుంటూ వెళ్ళాడు, ఎవరి దయతో తనను తాను రక్షించు కోవాలనుకున్నాడు. అతను ఈ స్థలాన్ని పవిత్రంగా కనుగొన్నాడు మరియు ఇక్కడ తన తపస్సు చేశాడు. దానితో సంతోషించిన విష?వు అతని ముందు ప్రత్యక్షమై అతనికి సౌకర్యవంతమైన మంచంలా అంగీకరించాడు. ఈ పవిత్ర స్థలం ఎప్పటినుంచో తన పేరును సర్పపుర అని తీసుకుంటుందని మరియు అతను తన జీవిత భాగస్వామి లక్ష్మితో కలిసి నారద ఎలీలీషి చేత స్థాపించబడతానని ప్రకటించాడు. కాబట్టి సర్పపుర అనే పేరు గొప్ప పాము, అనంత లేదా శేష నుండి వచ్చింది. ఒక? రోజు సాధువు నారదుడు బ్రహ్మ దగ్గరకు వెళ్ళాడు, మరియు విష?వు యొక్క భ్రమలో ప్రపంచం అంతా కప్పబడి ఉందని మరియు దాని నుండి ఎవరూ తప్పించుకోలేరని తన ఉపన్యాసంలో విన్నారు. వెంటనే, నారదుడు చేయగలడని నొక్కి చెప్పాడు. ఆ తర్వాత బ్రహ్మ తన అహంకారానికి సలహా ఇచ్చి, దూరంగా ఉండమని కోరాడు. నారదుడు తీర్థయాత్రలో ప్రపంచమంతా తిరుగుతూ సర్పపురానికి వచ్చి అక్కడ ఒక అందమైన సరస్సును కనుగొని, స్నానం చేయాలనుకున్నాడు. కానీ లో: అతను దానిలో మునిగి పోయిన క్షణం అతను ఒక ఆడపిల్ల అయ్యాడు. గతాన్ని మరచిపోయి, అప్పుడు ఒక మహిళ కావడంతో, ఆమె ఒక సహచరుడి కోసం వెతుకు తోంది. ఆసమయంలో, పితాపురం యువరాజు నకుంద వేటకోసం అక్కడకు వచ్చాడు. లేడీ మరియు ప్రిన్స్ ఒకరినొకరుప్రేమించుకున్నారు. అతను ఆమెను వివాహం చేసుకుని పితాపురానికి తీసుకు వెళ్ళాడు. అక్కడ కాలక్రమేణా ఆమె ప్రభవ, విభవా మొదలైన అరవై మంది కుమారులు, (తెలుగు సంవత్సరాల పేర్లు) జన్మనిచ్చింది, వారు ఎదిగి ప్రసిద్ధ వీరులు అయ్యారు. తరువాత, మరొక రాజు రిపుంజయ పితాపురంపై దండెత్తి, ఆ తరువాత జరిగిన యుద్ధం, తన భర్తతో కలిసి ఆ మహిళ కుమారులు అందరూ మరణించారు. విజేత ఆ ప్రదేశం వైపు విజయవంతంగా వెళుతుండగా, విషాద వార్త విన్న ఆమహిళ దుఖంతో ఉంది మరియు ఆమె జీవితాన్ని అంతం చేయాలనుకుంది. విష?వు పవిత్ర బ్రాహ్మణ రూపంలో ఆమె ముందు కనిపించాడు, మరియు ఆమె దు ఖ కథను విన్న ఆమె సరస్సులో స్నానం చేయమని కోరింది. ఆమె ముంచినది మరియు ఈసారి ఆమె మళ్ళీ నారద అయ్యింది. అప్పుడు, నారదుడు ఇవన్నీ తెలుసు కోగలడు. తనను క్షమించమని విష?వును ప్రార్థించాడు. అప్పుడు ప్రభువు ఇలా ప్రకటించాడు "ఈ సరస్సును" ముక్తి – కసారా ??"అని పిలుస్తారు. సాల్వేషన్ సరస్సు మూడు ప్రపంచాలలోని అన్ని పవిత్ర స్థలాలు ఇక్కడే ఉండాలని నేను ఆజ్ఞాపించాను. ఇక్కడ స్నానం చేసే వారు అన్ని నెలలు, కార్తీక మార్గసిర మరియు మాఘాల పాపాలను తుడిచివేస్తారు మరియు అన్ని రోజులలో, శనివారం మరియు ఆదివారం స్నానానికి చాలా పవిత్రమైనవి. నా భార్య లక్ష్మితో పాటు నేను ఆమెను అలాగే ఉంచుతాను. దయచేసి అన్ని వేద కర్మలతో నన్ను వ్యవస్థాపించండి ". సెయింట్ నారదుడు ఇక్కడ ప్రభువును స్థాపించాడు. అతను "భవనారాయణ" అని పిలువబడ్డాడు, తద్వారా తన గురించి ఆలోచించేవారికి మోక్షాన్ని ప్రసాదించే దేవుడు, కనీసం వారు అన్ని మాంసం మరియు రక్తంలో అక్కడికి వెళ్లకపోవచ్చని అనుకున్నారు. అప్పుడు




బ్రహ్మ, శివుడు సహా సన్యాసులందరూ అక్కడికి వచ్చి ఈ క్రింది విధంగా ప్రకటించిన భవనారాయణాన్ని స్తుతిస్తూ పాడారు.. నేను ఎల్లప్పుడూ లక్ష్మి, నీలా మరియు భూదేవిలతో కలిసి ఉంటాను "నూట ఎనభై పవిత్ర స్థలాలలో, భూమిపై నా ఆరాధనలో, ఇది ఉత్తమమైనది. ఈ ప్రదేశం చుట్టూ మైళ్ళ దూరంలో ఉన్న ప్రదేశాలలో నివసించే వారందరూ నా భక్తులు. మూడు రోజులు ఇక్కడే ఉన్నవాడు వంద గుర్రాల మంచిని పొందుతాడు – త్యాగాలు.ఇది క్లుప్తంగా, సర్పా పురా యొక్క ప్రాముఖ్యత. ప్రాచీన కాలం నుండి, అగస్త్య మరియు వ్యాస వంటి ఉత్తమ 'పుణ్య క్షేత్ర' సాధువులు ఈ ప్రదేశాలను సందర్శించినట్లు ప్రశంసలు అందుకున్నారు. ఆలయ పవిత్ర ఉత్సవాలకు విలాసంగా ఖర్చు చేయడం ద్వారా పితాపురానికి చెందిన రాజా, మహారాజులు దేవతకు పూజలు చేశారు.

## చాగలమర్రి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్తా భార్గవ్ రామ్



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 7 పల్లె వెలుగు** ఆళ్లగడ్డలో శుక్రవారం టిడిపి సీనియర్ నాయకులు భార్గవ్ రామ్ ను టిడిపి నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ పర్సన్ సల్లా నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు .ఈ సందరరేగా ఆయన చాగలమర్రి మండలంలో అభివ ృద్ధి పనులు గ్రామీణ రోడ్డు ఆర్టీసీ బస్టాండు సీసీ రోడ్డు డ్రైనేజీ తదితర సమస్యలను ఆయన ద ృష్టికి తీసుకొని వచ్చారు. ఈ విషయాలపై టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ రామ్ వెంటనే స్పందించి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ద ృష్టికి తీసుకొని వెళ్లి ఆయా సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యువ నాయకులు సురేష్ కుమార్ రెడ్డి పెస్టిసైడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దస్తగిరి, కశినేని ఓబులేసు, నారాయణ ,తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు ఆకస్మిక తనిఖీ

### నగరపాలక మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు



**కర్నూలు పల్లె వెలుగు .** నగరంలోని వెంకటరమణ కాలనీ, అశోక్ నగర్, ఇందిరాగాంధీ నగర్, రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను శుక్రవారం నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, ఫిర్యాదులు పునరావ ృతం కాకుండా చూడాలని సూచించారు.



## జింకలు చెప్పే నీతి"



**మంత్రాలయంఫిబ్రవరి07(మంత్రాలయం పల్లె వెలుగు ప్రతినిధి)**నలభై ఐదేళ్ల తన ధర్మప్రచారంలో బుద్ధుడు ఏనాడూ సమయ పాలన తప్ప లేదు. అయితే, కొందరు భిక్షువులు ధర్మోపదేశాలు వినడానికి రోజూ వచ్చేవారు కాదు. ఒక రోజున అలాంటి ఒక యువ భిక్షుకుడితో, బుద్ధుడు ఈ కథ చెప్పాడు. "ఓ! భిక్షూ! పూర్వం అరణ్యంలో ఒక జింక ఉండేది. అది ఎన్నో విద్యలు నేర్చింది. అడవిలో ఇతర మ ృగాల నుండి, వేటగాళ్ల నుండి ఆపద వచ్చినప్పుడు సమయ సూార్తితో ఎలా తప్పించు కోవాలో నేర్చింది.ఆవిద్యల్ని తన జాతివారికంతా నేర్పేది. దాని దగ్గర చతురుడు, చలనుడు అనే రెండు జింకలు చేరాయి. చతురుడు క్రమం తప్పకుండా గురువు చెప్పిన సమయానికి వచ్చేవాడు. చెప్పింది శ్రద్ధగా నేర్చేవాడు. కానీ, చలనుడు సమయానికి వచ్చేవాడు కాదు. దాని వల్ల విద్యలన్నీ నేర్వలేకపోయాడు. ఒక రోజున వేటగాళు పన్నిన వలల్లో ఇద్దరూచిక్కుకున్నారు. చతురుడు గురువు నేర్పినట్లు గాలిని బంధించి చనిపోయిన వాడిలా పడివున్నాడు. కానీ, చలనుడు అలా చేయలేక పోయాడు. వేటగాళ్లు వచ్చి చలనుణి? పట్టి బంధించారు. చతురుణి? చూసి'చనిపోయిన జింక' అనుకొని వలను ఎత్తారు. చలనుడు తప్పించు కొన్నాడు. భిక్షూ! చూశావా! సమయపాలన చేసే విద్యార్థికి పరిపూర? జ్ఞానం లభిస్తుంది. లేనివానికి అరకొర జ్ఞానమే దక్కుతుంది. ఇలాంటి అలసత్వం వల్ల పరిపూర? జ్ఞానివి కాలేవు. నిర్వాణం పొందలేవు అని చెప్పాడు. ఆనాటినుండి ఆయువభిక్షువు క్రమం తప్పకుండా శిక్షణ పొందాడు.

## పేషెంట్లకు రుచికరమైన భోజనం అందించాలని డైట్ సిబ్బందికి ఫైర్

### కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల గ్రాండ్ రౌండ్స్ ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు



**కర్నూలు పల్లె వెలుగు ....**కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గ్రాండ్ రౌండ్స్ లో భాగంగా ఈరోజు పలు ఒపి విభాగాలైన, మెడికల్, ఆర్థో, చిన్న పిల్లల ఒపి, గైనిక్, సూపర్ స్పెషాలిటీ ఒపి, మరియు ఎం సి హెచ్, గైనిక్, డైట్, పెయిన్ బ్లాక్, తదితర విభాగాలకు రౌండ్స్ నిర్వహించినట్లు తెలిపారు.ఆసుపత్రి ఆవరణలో వాటర్ లీకేజ్ మరమ్మతులను త్వరగా పూర్తి చేయాలని హెల్త్ ఇన్స్పెక్టర్లను ఆదేశించినట్లు తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో ఉన్న వాహనాలను ఎక్కడ



పడితే అక్కడ పార్కింగ్ చేయకుండా చూసుకోవాలని సెక్యూరిటీకి ఆదేశించారు.ఫార్మసీ డిపార్ట్మెంట్ లో రౌండ్స్ నిర్వహించి ఫార్మసీ మాడ్యూల్ లోని ఈ హాస్పిటల్ అప్లోడింగ్ ప్రాసెస్ ను పకడ్బందీగా అమలు చేయాలని ఫార్మసీ సిబ్బందికి ఆదేశించారు.డైట్ విభాగానికి:–పేషెంట్లకు ఇస్తున్న భోజనాన్ని పరిశీలించారు, పేషంట్లకు సంబంధించిన మెను గురించి ఆరా తీశారు అనంతరం పేషెంట్లకు రుచికరమైన భోజనం అందించాలని డైట్ సిబ్బందికి ఆదేశించారు. గైనిక్ విభాగం దగ్గర ఉన్న వ్యర్థాలను తొలగించి పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని శానిటేషన్ సిబ్బందికి ఆదేశించారు.ఆసుపత్రిలోని పెయిన్ బ్లాక్ లో ఉన్న డీలాక్స్ రూమ్స్ త్వరలో అందుబాటులోకి వస్తాయని అన్నారు.ఈ కార్యక్రమానికి సిఎస్ఆర్ఎంఓ, డా.వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రమణ్యం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.కిరణ్ కుమార్, న్యూ డయాగ్నస్టిక్ మెడికల్ ఆఫీసర్, డా.సునీల్ ప్రశాంత్, ఆసుపత్రి ఏడి, మల్లీశ్వరి, నర్సింగ్ సూపరింటెండెంట్, సావిత్రి బాయి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలిస్టేషన్ లో వినాయక విగ్రహ ప్రతిష్టాపన.

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్ఐ కాసుల శ్రీనివాసరావు, సీఐ గంగాధర్ దంపతులు



**మర్రిపాడు ఫిబ్రవరి 07పల్లె వెలుగు . :** మర్రిపాడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నందు వినాయక స్వామి విగ్రహాన్ని శుక్రవారం నాడు వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రతిష్ఠించడం జరిగింది. వినాయక స్వామి పూజ కార్యక్రమం పోలీసు సిబ్బంది సకుటుంబ వారి సమేతంగా నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు పోలీస్ స్టేషన్లోని సిబ్బందికి మరియు మీడియా మిత్రులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆత్మకూరు సిఐ గంగాధర్ రావు కుటుంబ సమేతంగా విచ్చేసి వినాయక స్వామి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.



## నూతన జంటను ఆశీర్వదించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 7 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు నల్ల ఉక్కల ఓబులేష్ యాదవ్ కుమారుని వివాహం అహోబిల క్షేత్రంలోని రెడ్డి సత్రంలో జరిగింది .ఈ వివాహానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హాజరై నూతన జంటను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ మైనార్టీ పాలిటెక్నిక్ కళాశాలలో 36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు





### ఆర్టీవో ఎల్ భరత్ చావాన్

**కర్నూలు పల్లె వెలుగు ....**కర్నూలు జిల్లా కర్నూలు మండలం బి తాండ్రపాడు గ్రామంలో ఉన్న ప్రభుత్వ మైనార్టీ పాలిటెక్నిక్ కళాశాలలో 36 వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 22 రోజు కొనసాగుతున్నాయి, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంతకుమారి ఆదేశాల మేరకు. ఆర్టీవో భరత్ చావన్ పర్యవేక్షణలో ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ల కె రవీంద్ర కుమార్, ఎంవి సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్ గణేష్ బాబు, ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వం మైనార్టీ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు విద్యార్థినులకు మరియు సిబ్బందికి, రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జరగబోయే రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రహదారి భద్రతలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందరరేగా ఆర్టీవో ఎల్ భరత్ చవాన్, ఆటో మొబైల్ హెచ్ ఓ డి, ఈశ్వర్ రెడ్డి, జనరల్ హెడ్ ఓ శ్రీధర్, లు మాట్లాడుతూ విద్యార్థులు బైక్ పోటీలు పెట్టుకొని అతివేగంతో ద్విచక్రనా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై ప్రాణాలు కొలిపోయి, కొంతమంది కాళ్లు చేతులు విరిగి అంగవైకల్యంతో ఏ పనులు చేసుకోలేక ఇంట్లోనే ఉండిపోయి తల్లిదండ్రులకు ఎంతటి క్షోభ పెట్టినవారుగా ఉంటారు. విద్యార్థులు గమనించి మంచి చదువులు చదువుకొని తల్లిదండ్రులకు ఒక గొప్ప పొజిషన్లో ఉండి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ ను తీసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. 16 సంవత్సరాలు దాటిన విద్యార్థి విత్అౌట్ గేర్ లైసెన్సును తీసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఈ సందరరేగా విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన గూర్చి తెలియజేస్తూ ద్విచక్ర వాహనాదారులు లైసెన్స్ కలిగి ఉండి మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. నాలుగు చక్రాల వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా సీట్ బెల్ట్ ను ధరించాలి మత్తు పదార్థాలు మరియు మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. అధిక వేగం రాష్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమన్నారు ముఖ్యంగా వాహనాదారులు సెలోౕనే మాట్లాడుతూ వాహనాలు నడపడం ఎంతో ప్రమాదకరమన్నారు. వాహనాదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఆర్ సి బుక్ ఇన్సూరెన్స్ పొల్యూషన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా వాహనాల్లో ఉంచుకొని వాహనాలు నడపాలని ట్రాఫిక్ ఆర్టీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో భరత్ చావ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రవీంద్ర కుమార్, ఎం వి సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బాబు కిషోర్, ఎన్ గణేష్ బాబు, పాలిటెక్నిక్ కళాశాల హెచ్ఓడీలు ఈశ్వర్ రెడ్డి, శ్రీధర్, ట్రాన్స్పోర్ట్ హెడ్ కానిస్టేబుల్ చలపతి, హోంగార్డులు ప్రభుత్వ మైనార్టీ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# జిల్లాలో దశలవారీగా ప్లాస్టిక్ను నిర్మూలించడం లక్ష్యంగా పని చేస్తాం



## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 7 పల్లె వెలుగు** జిల్లాలో దశలవారీగా ప్లాస్టిక్ ను నిర్మూలించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని హైదరాబాద్ ఏ.ఈ టెక్నాలజీ కంపెనీ ప్రతినిధులు కలిసి, ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా వారు తయారు చేసిన బయో ఎలైట్ ఉత్పత్తులను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు కంపెనీ ప్రతినిధి కె.దిలీప్ వివరిస్తూ వాటర్ బాటిల్, వాటర్ గ్లాస్, లిక్కర్ గ్లాస్, స్ట్రా, వివిధ రకాల క్యారీ బ్యాగులు, వివిధ సైజుల్లో డస్ట్ బిన్ కవర్స్, రెస్టారెంట్లో, కర్రీ పాయింట్ లో వినియోగించే ఫుడ్ ప్యాకింగ్ డబ్బాలు, కర్రీ ప్యాకింగ్ కవర్స్, భోజనం ప్లేట్లు తదితరాలను మొక్కజొన్న కండి లోపలి భాగాన్ని వినియోగించి తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. మేము తయారుచేసిన ఉత్పత్తులు సుమారు నాలుగు నుండి ఐదు నెలల కాలంలో భూమిలో డీ కంపోస్ట్ అవుతాయని వివరించారు. శ్రీశైలం, కేరళ దేవాలయాల వద్ద వాటర్ బాటిల్స్ అమ్మకాలకు అనుమతులు లభించాయని, త్వరలో సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. కంపెనీ ప్రతినిధులు ప్రదర్శించిన వాటిని జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ స్వయంగా పరిశీలించి " డైక్లోరోఈథేన్ " ద్రావణంతో తనిఖీ చేయించడం జరిగింది. ప్లాస్టిక్ అయితే ఈ ద్రావణంలో ఉంచితే కరగవని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఒక వాటర్ బాటిల్ వాటర్ తో కలిపి ధర రూ.30/-లు ఉంటుందని, ఆరు నెలల వరకు ఆ బాటిల్ ని రీయూజ్ చేయొచ్చని తెలిపారు. ప్లాస్టిక్ వస్తువులతో పోలిస్తే వీటి ధర సుమారు 20 నుండి 30 శాతం అదనంగా వెచ్చించాల్సి ఉంటుందని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో దశలవారీగా ప్లాస్టిక్ స్థానంలో ప్రత్యామ్నాయ వస్తువుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొట్టమొదటిగా జిల్లా కలెక్టరేట్ లోని అన్ని కార్యాలయాల్లో ప్లాస్టిక్ బాటిల్స్ బుదులుగా స్టీల్ బాటిల్స్, స్నాక్స్ ప్లేట్స్, టీ త్రాగడానికి గాజు గ్లాసులు, స్టీల్ వాటర్ గ్లాసులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఫిబ్రవరి 1 నుండి భీమవరం పట్టణంలోని అన్ని టీ స్టాల్స్ లో, మద్యం షాపుల్లో ప్లాస్టిక్ టీ గ్లాసులు, వాటర్ గ్లాసులు, వివిధ వాణిజ్య అంగళ్ళల్లో క్యారీ బ్యాగులు నిషేధిస్తూ ప్రకటించడం జరిగిందని తెలిపారు. వేడివేడి పదార్థాలను ప్లాస్టిక్ గ్లాసులు, కర్రీ పాయింట్ లో వినియోగించే కవర్లు, హెూటల్స్ లో వినియోగించే ఫుడ్ ప్యాకింగ్ మెటీరియల్ కారణంగా లక్షలాదిమంది క్యాన్సర్ భారిన పడుతున్నారని



పరిశోధనలో తేలిందన్నారు. ప్రజలలో ప్లాస్టిక్ ఎందుకు వినియోగించకూడదు, దానివల్ల ఎదురవుతున్న ఆరోగ్య, సామాజిక సమస్యలపై పూర్తి ఆలోచన చేసి అవగాహన ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా మన పిల్లలకు కుటుంబానికి రక్షణగా నిలవాలని ఈ సందర్భంగా కోరారు. మనలో ఆలోచనా విధానం మారినప్పుడే ఏ కార్యక్రమమైనా విజయవంతంగా కొనసాగించగలమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా స్వఛ్ఛందంగా ముందుకు వచ్చి ప్లాస్టిక్ ను నిరోధించడంలో చేయి చేయి కలపాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఉన్నారు



# ఎంఈఓ కార్యాలయం ఎదుట ఏపీలిగుంట గ్రామస్తులు ఆందోళన

## పలుమార్లు ఎంఈఓ ధనలక్ష్మి దృష్టికి తీసుకెళ్లినా ఫలితంలేదని గ్రామస్తుల ఆగ్రహం




**మద్రిపాడు ఫిబ్రవరి 07 పల్లె వెలుగు :** మద్రిపాడుమండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయం ఎదుట ఏపీలిగుంట గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.1954 నుండి ఏపీలిగుంటలో ప్రాథమిక పాఠశాల ఉందని. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ పాఠశాలను ఇక్కడి నుండి, బీసీ కాలనీలోని పాఠశాలకు తరలించేందుకు అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఏపిలిగుంట లోని మెయిన్ పాఠశాలను ఇక్కడే ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. ఈ విషయంపై పలుమార్లు మండల విద్యాశాఖ అధికారిని ధనలక్ష్మి దృష్టికి తీసుకెళ్ళేందుకు ప్రయత్నించిన ఫలితం లేకుండ పోయిందని వారు వాపోయారు. ఈరోజు కూడా ఈ విషయంపై ఆమెకి వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చిన ఆమె అందుబాటులో లేరని వారు విద్యాశాఖ అధికారిని ధనలక్ష్మి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి ఏపిలిగుంటలోని మెయిన్ పాఠశాలను బీసీ కాలనీ పాఠశాలకు విలీనం చేయకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల చైర్మన్ సుజాత, ఉప చైర్మన్ శిరీష, గ్రామ ఉప సర్పంచ్ భారతి , విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రమాబాయ్ అంబెడ్కర్ 127వ జయంతి





**కర్నూలు పల్లె వెలుగు** ...కర్నూలు జిల్లా స్థానిక బీ క్యాంపు నందు గల యస్సి,యస్టీ,బీసీ,మైనారిటీ, మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ ఆధ్వర్యంలో రమాబాయి అంబెద్కర్ 127వ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది.విజయ లక్ష్మి ,రాయలసీమ అధ్యక్షురాలు భారతమ్మ లు రమబాయి అంబెద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నంది విజయ లక్ష్మీ మాట్లాడుతూ 7 - 2 - 1898 న జన్మించిన రమాబాయి 9 సంవత్సరంల వయసులోనే అంబెద్కర్ తో వివాహం జరిగింది. అప్పటి నుండి అంబెద్కర్ కు అన్ని విషయాల్లో తోడుగా ఉంటు బాబా సాహెబ్ అంబెద్కర్ విజయాలకు రమాబాయి కారణమని ఆమె అన్నారు .రమాబాయి తన త్యాగాల పునాదుల మీద బాబాసాహెబ్ ని ఒక మేను పర్వతంగా నిలబెట్టిందని, అంతేకాకుండా అంబెద్కర్ ఒక్కో విజయం వెనుక రమాబాయి త్యాగాల తాలూకు ఎన్నో గాయాలు ఆమెలో ఉన్నాయని అన్నారు. అంబెద్కర్ కు ఎల్లవేళలా తోడుంటూ, ఎన్నో కష్టాలను ఓర్చుకుంటూ, ఆయన ఉన్నత చదువుల కోసం తాను ఎన్నో బాధలు అనుభవించిందని, ఇల్లు గడవని స్థితిలో రమాబాయి పిడలకలు అమ్మి కుటుంబాన్ని పోషించడమే కాక అందులో కొంత డబ్బును అంబెద్కర్ కి పంపించేదని ఆమె అన్నారు. రమాబాయి పేదరికంతో పోరాటం చేస్తూ , ఆ పేదరికం కారణంగా తన సంతానంలో ఒక్కొక్కరుగా చనిపోతున్నా , మొక్కవోని ధైర్యంతో రమాబాయి అంతటి బాధను గుండెల్లోనే దాచుకొని బాబాసాహెబ్ కి ధైర్యాన్ని నూరిపోసేవారని ఆమె అన్నారు. రమాబాయి తన కొడుకు చనిపోయినప్పుడు బాబాసాహెబ్ చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితి చూసి తన కొంగును చింపి కొడుకు శవం మీద కప్పి ,తమ పరిస్థితిని ఎదుటివారికి చూపించకుండా జాగ్రత్త పడిన విషయం తెలిస్తే బాబాసాహెబ్ కోసం ఆమె పడిన ఆవేదన ఇట్టే అర్థం అవుతుందని ఆమె తెలిపారు. 9 సంవత్సరాల అతి చిన్న వయసులోనే అంబెద్కర్ జీవితంలోకి వచ్చిన రమాబాయి 30 సంవత్సరాలు ఆయనతో ఉండి, అంబెద్కర్ అత్యున్నత స్థాయికి ఎదగడంలో రమాబాయిది ఒక ప్రత్యేకమైన స్థానం అని ఆమె అన్నారు. నేటి తరం మహిళలకు రమాబాయి ఆదర్శం అని, రమాబాయి అంబెద్కర్లి అంటేనే పోరాటం, రమాబాయ్అంబెద్కర్ అంటేనే త్యాగం అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఈరమ్మ,ఎలిశమ్మ, కటికే భానుపద్మావతి, హుసేన్ బీ,దస్తగిరమ్మ,కొమ్ము పెద్దక్క, షేకున్ బి, లక్మేశ్వరి,రంగమ్మ,కన్యాకుమారి లు పాల్గొన్నారు.

# రైల్వే ప్రాజెక్ట్ ల నిర్మాణాలకు సంబంధించిన భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




**కర్నూలు, పల్లె వెలుగు** ....రైల్వే ప్రాజెక్ట్ ల నిర్మాణాలకు సంబంధించిన భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కానారేన్స్ హాల్ లో రైల్వే అండర్ బ్రిడ్జి/రైల్వే ఓవర్ బ్రిడ్జి, తదితర రైల్వే ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆదోని వద్ద నిర్మించనున్న లెవెల్ క్రాసింగ్, కౌతాళం, ఆదోని మండలాలలోని ఎరిగేరి, కుప్పగల్ గ్రామాల్లో నిర్మించనున్న లెవెల్ క్రాసింగ్, పెద్దకడబూరు మండలంలోని గవిగట్టు గ్రామంలో నిర్మించనున్న లెవెల్ క్రాసింగ్, కకోసిగి మండలం ఇరంగల్ గ్రామం వద్ద లెవెల్ క్రాసింగ్, ఆదోని మండలం కడితోట గ్రామం వద్ద లెవెల్ క్రాసింగ్, హాలహర్వి మండలం సాకిబండ గ్రామం వద్ద లెవెల్ క్రాసింగ్, కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామం సమీపంలో నిర్మించనున్న లెవెల్ క్రాసింగ్ ల పురోగతిపై కలెక్టర్ అధికారులతో చర్చించారు.. ఈ ప్రాజెక్ట్ కు సంబంధించి భూ సేకరణ,ఇతర ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు... ఆదోని డివిజన్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న లెవెల్ క్రాసింగ్ గేట్స్ ప్రాజెక్ట్స్ 201, 207 లను మే నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు... సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు...



# పార్కులను దశలవారీగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటాం

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 7, పల్లె వెలుగు** భీమవరం పట్టణంలో శరవేగంతో పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు

స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ప్రధాన పార్కులో జరుగుచున్న పార్క్ అభివృద్ధి పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పార్కులో అభివృద్ధి పనులకు డిజైన్ చేసిన డ్రాయింగ్ ను పరిశీలించి, క్షేత్రస్థాయిలో జరుగుచున్న పనులను తనిఖీచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ భీమవరం పట్టణంలో ప్రజలను, ముఖ్యంగా పిల్లలను ఆహ్లాదకరంగా ఉంచేందుకు అవసరమైన ప్రదేశాలు ఏమీ లేకపోవడంతో ఆలోచన చేసి పట్నంలోని దాతల సహకారంతో భీమవరంలోని అన్ని పార్కులను దశలవారీగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా హౌసింగ్ బోర్డ్ లోని ప్రధాన పార్కును ఇప్పటికే రూ.10 లక్షలతో గ్రౌండ్ లెవెలింగ్, స్టేజ్ రీ మోడలింగ్, స్ట్రక్చర్స్ ఏర్పాటు పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఇంకా 20 లక్షల రూపాయలు విలువైన పనులను చేపట్టాల్సి ఉందని, ప్రధానాకర్షణగా నటరాజ విగ్రహం, రెండు గజిబాలు ఏర్పాటు చేయడానికి డిజైన్ లో పొందుపరచడం జరిగిందని వీటికి సుమారు మరో రూ.10 నుండి 15 లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. ఈ పార్కు అభివృద్ధికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నిధులను సమకూర్చడం జరుగుచున్నదని వెల్లడించారు. ప్రభుత్వ వ్యయంతోనే అన్ని అభివృద్ధి పనులను చేపట్టడం కష్టమైనదని, ఆయా ప్రాంతాల ప్రజలు వారి ప్రాంతాభివృద్ధికి సహాయ సహకారాలను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికే భీమవరం పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, పనులు కొనసాగుతున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. తొలుత హౌసింగ్ బోర్డ్ కాలనీలో సుమారు రూ.3 లక్షల రూపాయల వ్యయంతో హౌసింగ్ బోర్డ్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్న సిసి కెమెరాల మానిటరింగ్ ను పరిశీలించి, ఏ ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు, నైట్ విజన్ ఉంటుందా తదితర సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, భీమవరం మున్సిపాలిటీ సహాయ కమిషనర్ వెంకటేశ్వరరావు, హౌసింగ్ బోర్డ్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్.రామారావు, సెక్రటరీ జె.మధుసూదనరావు, ట్రెజరర్ సిహెచ్ వి ఎల్ సత్యనారాయణ, హౌసింగ్ బోర్డ్ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కంతేటి వెంకటరాజు, సెక్రటరీ కె.బాల వెంకటరత్నం, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, స్థానిక పెద్దలు ఎస్.సూర్యనారాయణరాజు, ఎం.రాంప్రసాద్, వై వి ఎస్ అప్పారావు, ఎ.బంగారు రాజు, జె గాంధీ, కె.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా జాతీయ నులి పురుగుల నిర్మూలనా కార్యక్రమం.

**కర్నూలు పల్లె వెలుగు** ...ఫిబ్రవరి 10 వ జరిగే డీ వార్మింగ్ మాత్రలు అన్ని పాఠశాలలు, అంగన్వాడీ సెంటర్ లలో ఇస్తారు, ఆబ్సెంట్ అయినా వారికీ ఫిబ్రవరి 17, ఇస్తారు.కల్లూరు ఎంపీడీఓ ఆఫీస్ నందు ఎంపీడీఓ %+ చీ ూ% రెడ్డి అధ్యక్ష తన జరిగిన కార్యక్రమం లో పోస్టర్స్, మాత్రాలను, పాఠశాల లకు, అంగన్వాడీ, సెంటర్ లకు, ప్రాధనోపాధ్యా యుల, మరియు ఆరోగ్య కార్యకర్తలు ద్వారా పంపిణి చేయడం జరిగింది, ఈ సమావేశం లో, %వీజూ% శ్రీనివాసులు సార్ ,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్ , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సురేష్ ,ప్రధానోపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి.

### కమిషనర్ ఎన్.మౌర్య.



**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 7 పల్లె వెలుగు** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాల్లో గల సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరపాలక సంస్థ పరిధిలోని శ్రీనివాసం, పెద్దకాపు లేఔట్, ప్రాంతాల్లో పారిశుధ్య పనులను, రెండో వార్డులో గల సచివాలయాలను, చేపల మార్కెట్ ఏర్పాటు చేసేందుకు స్థలపరిశీలన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని సచివాలయాల సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు మీ సచివాలయాల పరిధిలో చేయాల్సిన అన్ని సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. పారిశుధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది నగరంలోని అన్ని ప్రాంతాల్లో పర్యవేక్షిస్తూ అనధికారిక లేఅవుట్లు, తదితరాలను గుర్తించి కట్టడి చేయాలని అన్నారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు రమణ, రాజు, రెవెన్యూ ఆఫీసర్ రవి, ఏ.సి.పి.బాలాజి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.

## లీట్కోడ్ క్లబ్ నేషనల్ లెవల్ కోడింగ్ కాంపిటీషన్




**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 07 .పల్లె వెలుగు** లీట్కోడ్ క్లబ్ ఆఫ్ శాంతిరామ్ ఇంజనీరింగ్ కాలేజీ జాతీయ స్థాయి కోడింగ్ పోటీని భారతదేశం అంతటా ఇంజనీరింగ్ విద్యార్థులను పాల్గొనడానికి ఆహ్వానించారు. ఈ ప్రతిష్టాత్మక పోటీ ఇన్నోవేషన్ను ప్రోత్సహించడం మరియు దేశవ్యాప్తంగా యువ ఇంజనీర్ల కోడింగ్ ఎక్సెలెన్స్ ని ప్రదర్శించడం లక్ష్యంగా పె ట్టుకుంది.మొదటి రౌండ్ ప్రెజెంటేషన్లపై దృష్టి పెడుతుంది, ఇక్కడ జట్లు వారి సమస్య పరిష్కార విధానాలు మరియు వినూత్న ఆలోచనలను ప్రదర్శిస్తాయి.రెండవ రౌండ్ పాల్గొనేవారిని సంక్లిష్ట కోడింగ్ సమస్యలను పరిష్కరించడానికి, వారి సాంకేతిక నైపుణ్యాలను మరియు తార్కిక ఆలోచనను పరీక్షింపబడ్డు. జట్లు ఇద్దరు లేదా ముగ్గురు సభ్యులను కలిగి ఉంటారు, సహకారం మరియు జట్టుక ృషిని ప్రోత్సహిస్తాయి. ఆసక్తిగల విద్యార్థు నమోదు చేయమని రిజిస్ట్రేషన్ విండో 17 ఫిబ్రవరి 2025 న ముగుస్తుంది. రిజిస్ట్రేషన్ నామమాత్రపు రుసుము రూ.500 ప్రధాన కార్యక్రమం ఫిబ్రవరి 22, 2025 న షెడ్యూల్ చేయబడింది, ఇది తీవ్రమైన పోటీ మరియు అభ్యాస అవకాశాలతో నిండిన రోజుకు హామీ ఇచ్చింది.ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రమణ్యం యొక్క మార్గదర్శకత్వంలో ఈవెంటుని ప్రొఫెసర్ ఆకాష్ సమన్వయం చేస్తునారు. ఈ పోటీ విద్యార్థులకు వారి కోడింగ్ నైపుణ్యాలను మెరుగుపర్చడానికి మరియు టెక్ కమ్యూనిటీలో నాయకులుగా ఉదవించడానికి ఒక వేదికను అందిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.




## రమాబాయ్ అంబెడ్కర్ 127వ జయంతి



**కర్నూలు. ఫిబ్రవరి 07 . పల్లె వెలుగు:** కర్నూలు జిల్లా స్థానిక బీ క్యాంపు నందు గల యస్సి,యస్టీ,బీసీ,మైనారిటీ, మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ ఆధ్వర్యంలో రమాబాయి అంబెడ్కర్ 127వ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది.విజయ లక్ష్మి ,రాయలసీమ అధ్యక్షురాలు భారతమ్మ లు రమబాయి అంబెడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నంది విజయ లక్ష్మీ గారు మాట్లాడుతూ 7 - 2 -1898 న జన్మించిన రమాబాయి 9 సంవత్సరంల వయసులోనే అంబెద్కర్ తో వివాహం జరిగింది. అప్పటి నుండి అంబెద్కర్ కు అన్ని విషయాల్లో తోడుగా ఉంటు బాబా సాహెబ్ అంబెద్కర్ విజయాలకు రమాబాయి కారణమని ఆమె అన్నారు .రమాబాయి తన త్యాగాల పునాదుల మీద బాబాసాహెబ్ ని ఒక మేను పర్వతంగా నిలబెట్టిందని, అంతేకాకుండా అంబెడ్కర్ ఒక్కో విజయం వెనుక రమాబాయి త్యాగాల తాలూకు ఎన్నో గాయాలు ఆమెలో ఉన్నాయని అన్నారు. అంబెడ్కర్ కు ఎల్లవేళలా తోడుంటూ, ఎన్నో కష్టాలను ఓర్చుకుంటూ, ఆయన ఉన్నత చదువుల కోసం తాను ఎన్నో బాధలు అనుభవించిందని, ఇల్లు గడవని స్థితిలో రమాబాయి పిడలకలు అమ్మి కుటుంబాన్ని పోషించడమే కాక అందులో కొంత డబ్బును అంబెడ్కర్ కి పంపించేదని ఆమె అన్నారు. రమాబాయి పేదరికంతో పోరాటం చేస్తూ , ఆ పేదరికం కారణంగా తన సంతానంలో ఒక్కొక్కరుగా చనిపోతున్నా , మొక్కవోని ధైర్యంతో రమాబాయి అంతటి బాధను గుండెల్లోనే దాచుకొని బాబాసాహెబ్ కి ధైర్యాన్ని నూరిపోసేవారని ఆమె అన్నారు. రమాబాయి తన కొడుకు చనిపోయినప్పుడు బాబాసాహెబ్ చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితి చూసి తన కొంగును చింపి కొడుకు శవం మీద కప్పి ,తమ పరిస్థితిని ఎదుటివారికి చూపించకుండా జాగ్రత్త పడిన విషయం తెలిస్తే బాబాసాహెబ్ కోసం ఆమె పడిన ఆవేదన ఇట్టే అర్థం అవుతుందని ఆమె తెలిపారు. 9 సంవత్సరాల అతి చిన్న వయసులోనే అంబెడ్కర్ జీవితంలోకి వచ్చిన రమాబాయి 30 సంవత్సరాలు ఆయనతో ఉండి, అంబేడ్కర్ అత్యున్నత స్థాయికి ఎదగడంలో రమాబాయిది ఒక ప్రత్యేకమైన స్థానం అని ఆమె అన్నారు. నేటి తరం మహిళలకు రమాబాయి ఆదర్శం అని, రమాబాయి అంబెడ్కర్ అంటేనే పోరాటం, రమాబాయి అంబెడ్కర్ అంటేనే త్యాగం అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఈరమ్మ,ఎలిశమ్మ, కటికే భానుపద్మావతి, హుసేన్ బీ,దస్తగిరమ్మ,కొమ్ము పెద్దక్క, షేకున్ బి, లక్ష్మేశ్వరి,రంగమ్మ,కన్యాకుమారి లు పాల్గొన్నారు.

## కడప విమానాశ్రయ అభివృద్ధికి చర్యలు

### అన్నిరకాల భద్రతా ప్రమాణాలతో నిర్మాణ పనులు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### కడప ఎయిర్ పోర్ట్ నూతన టర్మినల్ భవన పనుల పురోగతిపై సమీక్షా సమావేశం



**కడప, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి,7 : పల్లె వెలుగు** పర్యావరణానికి ఎలాంటి అంతరాయం లేకుండా, నిబంధనలకు లోబడి.. కడప ఏరోడ్రమ్ అభివ ృద్ధి పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్, ఏరోడ్రమ్ కమిటీ చైర్మన్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ లో.. జిల్లా కలెక్టర్, ఏరోడ్రమ్ కమిటీ చైర్మన్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన కడప ఏరోడ్రమ్, ఎయిర్ ఫీల్డ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కమిటీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సేఫ్టీ, సెక్యూరిటీ కు సంబంధించిన పలు విషయాలను, ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలను కల్పించడంలో భాగంగా నిరంతర నీటి సదుపాయం, మెరుగైన రోడ్లను ఏర్పాటు చేస్తూ విమానాశ్రయ అభివ ృద్ధికి తీసుకోవలసిన చర్యలపై కమిటీ చర్చించింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పౌర విమానయాన సేవారంగంలో ప్రయాణీకుల అనుభవాలు, సౌకర్యాలను ద ృష్టిలో ఉంచుకుని.. భారతీయ విమానాశ్రయాలను ఉన్నత ప్రమాణాలతో అంతర్జాతీయ స్థాయికి దీటుగా అభివ ృద్ధి చేస్తోందన్నారు. ఆధునిక జీవనశైలికి అనుగుణంగా విమానాశ్రయాల్లో ప్రయాణీకులకు సౌకర్యాలను మెరుగు పరుస్తోందన్నారు. కడప విమానాశ్రయం నుండి భవిష్యత్తులో పయాణికుల రద్దీని ద ృష్టిలో ఉంచుకుని నూతన టెర్మినల్ భవన నిర్మాణానికి భారతీయ విమానాశ్రయాల ప్రాధికార సంస్థ తగు చర్యలు చేపట్టిందన్నారు. నూతన టెర్మినల్ భవన అభివ ృద్ధి పనుల అనంతరం కడప కడప విమానాశ్రయం ఒక అపురూపమైన నూతన జవసత్వాలు సంతరించుకుని, అత్యుత్తమ శ్రేణి ఎయిర్ పోర్ట్ గా ప్రాముఖ్యత సంతరించుకోనుందన్నారు. ఎయిర్ పోర్ట్ నూతన టర్మినల్ అభివ ృద్ధి పనుల్లో భాగంగా.. ఎయిర్ పోర్ట్ అథారిటీ, ఆర్%ఃబి, నేషనల్ హైవే, పోలీస్ శాఖలు జాయింట్ కమిటీగా ఏర్పాటై.. అందుకు సంబంధించిన రోడ్లు, రవాణా వ్యవస్థ తదితర మౌలిక సదుపాయాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తుందన్నారు. పర్యావరణ, అటవీశాఖ అనుమతులను పరిశీలించి మౌలిక సదుపాయాల ఏర్పాటుకు.. అవసరమైన అన్ని రకాల చర్యలను చేపట్టనున్నట్లు తెలిపారు. పర్యావరణానికి ఎలాంటి అంతరాయం కలగకుండా ఏరో డ్రమ్ అభివ ృద్ధి పనులను చేపట్టేందుకు సంబందిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. మౌలిక సదుపాయాల్లో భాగంగా.. ప్రధానంగా మెరుగైన రోడ్లు, నిరంతర నీటి సదుపాయాలను కల్పించాలన్నారు. ఏపీఎస్పీఎస్ లో భాగంగా కొరత ఉన్న భద్రతా సిబ్బందిని కుడా పూరించేందుకు సహకారం అందిస్తామన్నారు. ఏరో డ్రమ్ లో భద్రతా వాహనాల ఏర్పాటు కోసం.. రెవెన్యూ, కడప మున్సిపల్ కార్పోరేషన్, పోలీసు శాఖల సమన్వయ నిర?యంతో ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ఎయిర్ పోర్ట్ పరిసరాలను స్వచ్ఛంగా, పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచడంలో కడప మున్సిపల్ కమిషనర్, పంచాయతీ రాజ్ శాఖలు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలన్నారు. విమానాశ్రయంలో ప్రజలకు మరిన్ని సౌకర్యాలను కల్పించాలని, విమానాశ్రయాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విమానాశ్రయ ప్రాంగణంలో భద్రతా భద్రతా చర్యలను పెంపొందించాలని, చుట్టుపక్కల ఎటువంటి చెత్త లేకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కో-ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించుకుని.. ఎయిర్ పోర్టు పరిసరాల్లో ఎలాంటి అనధికారిక చర్యలు కానీ, భద్రతకు భంగం వాటిల్లే సంఘటనలు కానీ, నిర్మాణ పనులకు ఆటంకం కలిగించే చర్యలు కానీ చోటు చేసుకోకుండా రెవెన్యూ, పోలీసు శాఖల సమన్వయంతో నూతన డొమెస్టిక్ టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణ పనులను చేపట్టాలన్నారు. ఎయిర్ పోర్ట్ నూతన టర్మినల్ భవన నిర్మాణ పనుల్లో భాగంగా.. పర్యావరణానికి ఎలాంటి అంతరాయం కలగకుండా ఏరో డ్రమ్ నిర్మాణ పనులను చేపట్టేందుకు సంబందిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. ఎయిర్ పోర్ట్ అభివ ృద్ధికి సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తరపున, జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్. అదనపు ఎస్పీ బి. రమణయ్య, విమానాశ్రయం డైరెక్టర్, కమిటీ కన్వీనర్ సుజిత్ కుమార్ పోదర్,మున్సిపల్ కమీషనర్ మనోజ్ రెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, ఏయిర్ పోర్ట్ డిజిఎం లు వి. రాజశేఖర్, పి.వి.శ్రీధర్, జె ఈ బి. నిఖిల్, టెర్మినల్ మేనేజర్ ఎన్. జోబన్న, డిఎం %ః% హెచ్ఓ డా. కె. నాగరాజు, ఏ.హెచ్. జెడి శ్యారదమ్మ, ఆర్ అండ్ బి ఎస్ ఈ చంద్రశేఖర్, సభ్యులు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ అంగన్వాడీ అనుబంధ అధ్యక్షుడి నియామకం

**బనగానపల్లె పిబ్రవరి 7 పల్లె వెలుగు** బనగానపల్లె నియోజకవర్గ వైయస్సార్ పార్టీ అంగన్వాడీ అనుబంధ సంఘం అధ్యక్షుడుగా కుమ్మరి సురేష్ ను వైయస్సార్ పార్టీ నియమించింది ఈ సందర్భంగా తన మీద నమ్మకంతో తనకు పదవి అందించిన వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ,సహకరించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ కాటసాని రామిరెడ్డి కి శాలువా కప్పి,పూలమాలతో సత్కరించారు.పెద్దలు నా పై ఉంచిన భాద్యతను చిత్తశుద్ధితో నెరవేరస్తానని సురేష్ అన్నారు.



## బాండెడ్ లేబర్ మరియు మానవ అక్రమ రవాణాపై వర్క్ షాప్




**కర్నూలు పల్లె వెలుగు ....** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడి ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి బాండెడ్ లేబర్ మరియు మానవ అక్రమ రవాణాపై వర్క్ షాప్ వివిధ సంబంధిత శాఖల సమన్వయంతో న్యాయ సేవ సదన్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 23 (1) మనుషుల అక్రమ రవాణాను మరియు బలవంతపు పనిని నిషేధించిందని తెలిపారు. శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాధ్ మాట్టాడుతు ఆర్టికల్ 24 ప్రకారం ఫ్యాక్టరీలలో పిల్లలను పనిలో నియమించడం నిషేదమని తెలిపారు . వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ కమీషనర్ అఫ్ లేబర్, కర్నూల్ వారు బాండెడ్ లేబర్ గుర్తింపు మరియు రెస్క్యూ ప్రక్రియ గురించి వివరించారు. దిశ పోలీస్ డీ. ఎస్. పి. శ్రీనివాస చారి భారతీయ శిక్షాస్మ ృతిలోని సెక్షన్ 370 అక్రమ రవాణా, క్రిమినల్ లా (సవరణ) చట్టం 2013 సెక్షన్ 370 %ఞూజ% సవరణ అక్రమ రవాణా నేరాన్ని గురించి తెలియజేశారు. ఉమెన్ మరియు చైల్డ్ వెలేౌర్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ శారద బడుగు బలహీన వర్గాల ప్రజల బాండెడ్ లేబర్ నిర్మూలన కోసం ఒక చట్టం 9 ఫిబ్రవరి 1976 అమలులోకి వచ్చిందని తెలిపారు.అనంతరం వెట్టి చాకిరీ నిర్మలన పోస్టర్లను విడుదల చేసారు.అనంతరం న్యాయ సేవా సదన్ నుండి కొండా రెడ్డి బురుజు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమములో సార్డ్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్ దయాకర్,అకౌంట్స్ ఆఫీసర్ శివ,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సాంబశివరావు, సోషల్ వెలేౌర్ డిపార్ట్మెంట్ సూపరింటెండెంట్ శివారెడ్డి,ఎన్. జి. ఓ. డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు,లక్ష్మి సంబంధిత శాఖలు, పానెల్ లాయర్లు, పారా లీగల్ వాలంటీర్లు, దుకాణ కార్మికులు పాల్గొన్నారు.




## ఎన్డీయే పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 7 పల్లె వెలుగు** తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామ హైస్కూల్ లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పట్టభద్రులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభ్యర్థించారు.వెదిరేశ్వరం గ్రామంలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు పోలుపర్తి వెంకట గణేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యల పట్ల అవగాహనతో పాటు సేవాగుణం ఉన్న వ్యక్తి పేరాబత్తుల రాజశేఖర్ ను మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మనకి ఇచ్చారని తెలిపారు.పట్టభద్రుల సమస్యలపై తన గళాన్ని శాసన మండలలో వినిపించే రాజశేఖర్ ను అత్యధిక మెజారిటీ తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని సత్యానందరావు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు,గుత్తుల పట్టాభి రామారావు,పాలూరి సత్యానందం,జక్కంపూడి వెంకటస్వామి,సయ్యపురాజు రామక ృష?రాజు,తోట స్వామి,కాసా సాగర్,సరిపల్లి శ్రీనివాసరాజు,కంఠంశెట్టి శ్రీనివాస్,ముత్యాల బాబ్జీ,సాధనాల శ్రీను,చిట్టూరి శ్రీను,కొప్పిశెట్టి ప్రసాద్,దొడ్డిపట్ల నాగచంద్ర,కుడుపూడి గోవింద్,జాన్ కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కొత్తపల్లి:పల్లె వెలుగు** నేడు విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ అబీద్ శుక్రవారం తెలిపారు. నేడు రెండవ శనివారం కావడంతో గ్రామాలలో విద్యుత్ లైన్ల వెంట చెట్లు కొట్టడం, లైన్లు దెబ్బతిన్న చోట వైర్లు వేయడం, ఇతర మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలవరకు విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు. రైతులు, ప్రజలు అందరూ విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని సూచించారు.

# ఉర్దూ జూనియర్ కళాశాలకు సొంత భవనం లేకపోవడం దారుణం



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 07 . పల్లె వెలుగు**):నంద్యాల పట్టణంలో గత ఏడు సంవత్సరాలుగా మైనార్టీ ఉర్దూ జూనియర్ కళాశాలకు సొంత భవనాలు లేకపోవడం దారుణమని పిడిఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు రఫీ విమర్శించారు. శుక్రవారం నాడు పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు రఫీ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో మైనార్టీ ఉర్దూ కళాశాల ఏర్పడి ఏడు సంవత్సరాలు దాటిన నేటికీ సొంత భవనం లేక ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో కేవలం రెండు గదులలో ఉర్దూ జూనియర్ కళాశాల నడపడం దారుణం అన్నారు. 2018లో నంద్యాల లో ఉర్దూ జూనియర్ కళాశాల మంజూరు చేయడం జరిగింది . నంద్యాల చుట్టుపక్కల పరిసరాలలో మైనార్టీ జనాభా ఎక్కువగా ఉండడంతో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి హయంలో నంద్యాల పట్టణానికి ఉర్దూ జూనియర్ కళాశాల మంజూరు అయింది. నేడు నంద్యాల చెందిన ఆంధ్ర ప్రదేశ్ మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ మంత్రి పదవి ఇవ్వడంతో మైనార్టీ ప్రజలు ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ చొరవ చూపి ఉర్దూ జూనియర్ కళాశాలను నంద్యాల నడిబొడ్డున ఉన్న బాలాజీ కాంప్లెక్స్ వక్ఫ్ బోర్డ్ స్థలంలోని మాజీ ఇక్రా పాఠశాలలో ఉర్దూ జూనియర్ కళాశాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. సొంత భవనం లేక రెండే గదులలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నటువంటి మైనార్టీ విద్యార్థులకు శాశ్వత భవనంగా, ఈ భవనాన్ని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం క ృషి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉర్దూ జూనియర్ కళాశాలలో ల్యాబ్ అసిస్టెంట్లు తగిన సిబ్బందిని నియమించాలని కోరారు. ఉర్దూ జూనియర్ కళాశాల సొంత భవనం నిర్మించాలని కోరుతూ అతి త్వరలో పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్య చరణ ప్రకటిస్తాం . కలిసి వచ్చే రాజకీయ పార్టీలు వామపక్ష పార్టీలను ముస్లిం ప్రజా సంఘాలను మరియు ఇతర విద్యార్థి సంఘాల భాగస్వామ్యంతో నంద్యాలో ఉర్దూ జూనియర్ కళాశాలకు సొంత భవనం కేటాయించేంతవరకు దశలవారి ఆందోళనలకు పిలుపునిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు షాహిద్, జిల్లా నాయకులు మధు కిరణ్,రవి,వంశీ, వినయ్,హరి,నవీన్,నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం ఉన్నంతవరకు జగనన్న మోహన్ అన్న ల వెంటే దళితుల ప్రయాణం

## కమతం పరుశురామ్ వైయస్సార్సీపి కర్నూల్ నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు



**కర్నూలు పల్లె వెలుగు** ..కర్నూల్ నగర వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నియామకం చేయబడ్డ పరశురామ్ దళిత సోదరులతో కలిసి కర్నూలు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మరియు కర్నూలు లెజెండ్ సెక్యులర్ లీడర్ మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి ని మరియు ఉమ్మడి కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు మాజీ అధ్యక్షురాలు కర్నూలు ప్రజల ఆత్మీయ సోదరి ఎస్ వి విజయ మనోహరి ని కలిసి బొకే అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దళిత సోదరులు మాట్లాడుతూ కర్నూల్ నగరంలో అన్నా అని పిలిస్తే పలుకు ఏకైక నాయకుడు ఎస్ వి మోహన్ రెడ్డి ని సాధారణ కార్యకర్తలమైన తమను నాయకులుగా తీర్చిదిద్దాడని ఎసి సెల్ అధ్యక్షులు కమతం పరుశురామ్ అన్నారు మోహన్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత అట్టడుగు వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు ఎప్పుడు ఎన్నికలు జరిగిన వైస్సార్సీపీ విజయం సాధిస్తుందని తెలిపారు పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు కార్యక్రమం లో, కాశ పోగు ఏసు, నాగపురి వనష్, చోటు, యోగి, చిన్న, అంజి,



# పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవియన్స్ డే నిర్వహణ

## -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



**నంద్యాల క్రైమ్. ఫిబ్రవరి 07 . పల్లె వెలుగు** పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న 10 మంది పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీ గారికి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ గారు సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కరానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిరభ్యంతరంగా తెలియజేసుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. విధినిర్వహణలో సిబ్బంది సతమత పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియచేసినారు.



# ఏఎన్ఆర్ కు ప్రధాని మోదీ ఘన నివాళి

## యార్లగడ్డ విరచిత "మహాన్ అభినేత అక్కినేని క విరాట్ వ్యక్తిత్వం" పుస్తకాన్ని పీఎంకు బహూకరించిన నాగార్జున



**న్యూ ఢిల్లీ చీఫ్ బ్యూరో డిసెంబర్ 7, పల్లె వెలుగు** ప్రముఖ తెలుగు నటుడు, దాత అక్కినేని నాగేశ్వరరావు (ఏఎన్ఆర్) భారతీయ చిత్రసీమకు చేసిన అపారమైన సేవలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఘనంగా స్మరించుకున్నారు. పార్లమెంట్ హౌస్‌లో జరిగిన సమావేశంలో, ప్రఖ్యాత నటుడు అక్కినేని నాగార్జున ప్రధాని మోదీకి "మహాన్ అభినేత అక్కినేని క విరాట్ వ్యక్తిత్వం" అనే పుస్తకాన్ని అందజేశారు. ఏఎన్ఆర్ 100వ జయంతిని పురస్కరించుకుని రచించబడిన ఈ పుస్తకాన్ని పద్మభూషణ్ అవార్డు గ్రహీత, మాజీ ఎంపీ ప్రొఫెసర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ రచించారు. ఈ పుస్తకం ఏఎన్ఆర్ యొక్క సినీ ప్రస్థానం, సమాజానికి అందించిన సేవలు, మరియు ఆయన ప్రభావాన్ని వివరిస్తుంది. ఏఎన్ఆర్ సినీ రంగంలో ఏడు దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్న ప్రధాని మోదీ, తెలుగు చిత్రసీమను తీర్చిదిద్దడంలో ఆయన కీలకపాత్ర పోషించారని ప్రశంసించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను తన సినిమాల ద్వారా ప్రతిబింబించడంలో ఏఎన్ఆర్ విశేషంగా రాణించారని పేర్కొన్నారు. చెన్నై నుంచి హైదరాబాద్‌కి తెలుగు చిత్రపరిశ్రమను మార్చడంలో ఆయన తీసుకున్న ద ృఢమైన నిర?యం, నేడు హైదరాబాద్‌ను గ్లోబల్ సినిమా హబ్‌గా నిలిపిందని ప్రధానమంత్రి గుర్తు చేశారు. ఏఎన్ఆర్ కేవలం నటుడిగానే కాకుండా, విద్య, సాహిత్యం, ప్రజా సేవలోనూ విశేషమైన క ృషి చేసిన గొప్ప వ్యక్తి అని ప్రధాని మోదీ కొనియాడారు. ఆయన స్థాపించిన అన్నపూర? స్టూడియోస్ సినీ నిర్మాణ కేంద్రంగా నిలవడమే కాకుండా, విద్యారంగానికి చేసిన సేవలలో భాగంగా గుడివాడలోని అక్కినేని నాగేశ్వరరావు కళాశాల వంటి అనేక విద్యా సంస్థలను అభివ ృద్ధి చేశారని పేర్కొన్నారు. ప్రధాని మోదీ "మనకి బాత్" 117వ ఎపిసోడ్‌లో తపన్ సిన్హా, రాజ్ కపూర్‌లతో పాటు ఏఎన్ఆర్‌కు అర్పించిన నివాళిని మరోసారి గుర్తు చేశారు. భారతీయ సినిమా గొప్పతనాన్ని కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేస్తూ, ఈ ఏడాది భారత్‌లో వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్టైన్‌మెంట్ సమ్మిట్ (%ఔూఎజుూ%) ను నిర్వహించనున్నట్లు ప్రకటించారు.తన తండ్రి ఏఎన్ఆర్ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందినందుకు హర్షం వ్యక్తం చేసిన నాగార్జున, ఆయన ప్రభావం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు, పద్మవిభూషణ్ వంటి గౌరవాలు అందుకున్న ఏఎన్ఆర్ భారతీయ సినీ ప్రపంచంలో చిరస్థాయిగా నిలిచే వ్యక్తి అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ సమావేశం, భారతీయ చలనచిత్ర చరిత్రలో ఒక మహనీయ నటుడి సేవలను గౌరవించే కీలక ఘట్టంగా నిలిచింది.



# " బాండెడ్ లేబర్ నిర్మూలన దినం పురస్కరించుకుని వర్క్ షాప్ మరియు న్యాయ విజ్ఞాన సదస్సు:




**కడప చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 7 పల్లె వెలుగు** కడప కోర్టు భవనం న్యాయ సేవా సదన్ నందు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ ఈనెల 9 తేదీన బాండెడ్ లేబర్ నిర్మూలన దినం పురస్కరించుకుని వర్క్ షాప్ మరియు న్యాయ విజ్ఞాన సదస్సు జిల్లా అధికారులకు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాండెడ్ లేబర్ నిర్మూలన దినం ప్రాముఖ్యతను తెలిపారు, బాండెడ్ లేబర్ యాక్ట్: 1976లో భారతదేశంలో బాండెడ్ లేబర్ సిస్టమ్‌ను రద్దు చేయడానికి "ది బాండెడ్ లేబర్ సిస్టమ్ (అబోలిషన్) యాక్ట్, 1976" అనే చట్టం రూపొందించబడింది, ఆర్టికల్ 23, సెంట్రల్ సెక్టార్ స్కీమ్ ఫర్ రిహబిలిటేషన్ ఆఫ్ బాండ్ లేబర్ 2021, బాండెడ్ లేబర్స్ ప్రభుత్వ పథకాలను సద్విని యోగం చేసుకోవాలి, సంబంధిత అధికారులు బాండేడ్ లేబర్ సంబంధించిన పథకాలను ప్రజల లోకి తీసుకొని వెళ్ళాలి, వెట్టిచాకిరి నిర్మూలన, నిరపేద ఉచిత విద్య, బాండెడ్ లేబర్ సిస్టం చట్టం 1976 ప్రకారము అతిక్రమించిన వారికి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు 2 వేల రూపాయలు జరిమానా, చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్:1098, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ రైట్స్, ప్రాథమిక హక్కులు మరియు విధులు మొదలగు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కడప రెవెన్యూ డివిజనల్ అధికారి పి జాన్ ఎర్విన్, డిస్టిక్ ట్రైనింగ్ కాలేజ్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కరీం, డిస్టిక్ ప్రొబేషన్ అధికారి చెన్నారెడ్డి, డిస్టర్బ్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి సుభాష్ యాదవ్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఇతర డిపార్ట్మెంట్ల అధికారులు, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు మరియు ఎన్జీవోలు పాల్గొన్నారు.



# స్మార్ట్ సిటీ లో పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయండి.

## స్మార్ట్ సిటీ ఎం.డి. ఎన్.మౌర్య





**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 7 పల్లె వెలుగు** స్మార్ట్ సిటీ నిధులతో తిరుపతి నగరంలో జరుగుతున్న అభివ ృద్ధి పనుల్లో పెండింగ్ లో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను, ప్రాజెక్టుల ప్రతినిధులను ఆదేశించారు. స్మార్ట్ సిటీ లో భాగంగా నగరంలో జరుగుతున్న అభివ ృద్ధి పనుల పురోగతిపై ఆయా ప్రాజెక్టుల ప్రతినిధులు, అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ ఆయా ప్రాజెక్టుల్లో పెండింగ్ లో ఉన్న పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. గరుడ వారధిలో కూడళ్లు, డివైడర్లు, గోడల సుందరీకరణ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, సిటీ ఆపరేషన్ సెంటర్, మల్టి లెవెల్ కార్ పార్కింగ్, తదితర ప్రాజెక్టులు సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్లు చంద్రశేఖర్, శ్యాంసుందర్, డి.ఈ.లు రాజు, మహేష్, మధు, ప్రసాద్, ఏ.ఓ. రాజశేఖర్, సి.ఎఫ్.ఓ. మల్లికార్జున, ఏ ఈ కాం ప్రతినిధులు బాలాజి, అనిల్, అఫ్కాన్స్ ప్రతినిధి స్వామి, ఐ ట్రిపుల్ సి, మల్టి లెవెల్ కార్ పార్కింగ్ ప్రాజెక్టుల ప్రతినిధులు ఉన్నారు.

# వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**శిరివెళ్ళ:**(రాజనగరం)బీ పదో తరగతిలో పరీక్షల్లో వంద శాతం ఉత్తీర?త సాధించేందుకు ఉపాధ్యాయులు క ృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. మండల పరిధిలోని రాజనగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



# జిల్లా వృద్ధిరేటును గణనీయంగా పెంచండి







**-అన్ని ప్రభుత్వ సెక్టార్ల లబ్ధిదారులకు విరివిగా రుణాలు అందించండి**

**-జిల్లా అభివృద్ధిలో బ్యాంకర్లు భాగస్వాములు కావాలి**

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 07 , పల్లె వెలుగు :జిల్లా వృద్ధిరేటును గణనీయంగా పెంచేందుకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు జిల్లా యంత్రాంగానికి సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్ని బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో బ్యాంకు మేనేజర్ల జిల్లా ఓరియంటేషన్ వర్క్ షాప్ లో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, యూనియన్ బ్యాంక్ డీజీఎం సురేంద్ర గౌడ్, ఎస్బిఐ రీజనల్ మేనేజర్ సూర్య ప్రకాష్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ వెంకటరమణ, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డీజీఎం ఉమామహేశ్వర రెడ్డి, సీనియర్ మార్కెటింగ్ ఆఫీసర్ కిరణ్ ప్రభ, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్ అన్ని బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్లు జిల్లా ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ వ్యవసాయం, అనుబంధ రంగాలు, పర్యాటక రంగం, బలహీన వర్గాల కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన తదితర ప్రాథమిక రంగాలకు అధిక ప్రాధాన్యత నిచ్చి రుణాలు విరివిగా మంజూరు చేయడంలో బ్యాంకర్లు ముఖ్య భూమిక పోషించి జిల్లా వృద్ధిరేటును గణనీయంగా పెంచేందుకు తమ వంతు కృషి చేయాలన్నారు. కోస్టల్ తరహాలో మూడు పంటలు పండించే భూములు నంద్యాల జిల్లాలో ఉన్నాయన్నారు. స్వార్ణాన్ని విడనాడి సహాయం చేయాలన్న సత్సంకల్పంతో నిర్దేశిత లక్ష్యం మేరకు అన్ని ప్రభుత్వ రంగాల యూనిట్లకు రుణాలు అందజేసి పేదరిక నిర్మూలనకు బ్యాంకర్లు ముందుకు రావాలన్నారు. సప్త నదుల సంగమం సంగమేశ్వరం కృష్ణా నది పరివాహక ప్రాంతంలో సాగునీటి కాలువల కింద 5.97 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేసుకుంటారని రైతులకు అవసరమైన సమయంలో జాప్యం చేయకుండా పంట రుణాలు మంజూరుకు బ్యాంకర్లు ముందుకు రావాలన్నారు. గోదావరి జలాలను కూడా కృష్ణా నదికి అనుసంధానం చేసి రాయలసీమ ప్రాంతాన్ని సుభిక్షం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు బ్యాంకర్లు సహకారం అందించడంతోపాటు వ్యాల్యూ ఎడిషన్, బ్రాండ్, మార్కెటింగ్ సౌకర్యం కల్పించడంలో కూడా బ్యాంకర్లు భాగస్వాములు కావాలన్నారు. ఎల్లో ఖర్బూర, అవకాడో, ఆయిల్ ఫామ్, సుగంధ అరటి, డ్రాగన్ ఫ్రూట్ తదితర వాణిజ్య పంటలకు జిల్లాలోని భూములు అనుకూలంగా ఉన్నాయని అలాంటి రైతులని ప్రోత్సహించాలన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను ఇచ్చే పంటలకు, స్థిరమైన వ్యవసాయ ఉత్పత్తులకు బ్యాంకర్లు చేయూతనందించాలన్నారు. 70 వేల హెక్టార్లలో రైతులు ఒక పంట మాత్రమే వేసుకొని ఖాళీగా ఉంచుతున్నారని సంబంధిత భూములలో సాగు చేసేందుకు రుణాలు అందించాలన్నారు. జిల్లాలో ఉన్న 129 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులలో కోటి చేప పిల్లలు పెంచుకునే స్థాయికి జిల్లా రావాలని ఇందుకు బ్యాంకర్లు తోడ్పాటును అందించాలన్నారు. అధిక పాలను ఇచ్చే గేదె కొనుగోలు చేసే పాడి రైతులకు రుణాలు ఇచ్చి సహకరించాలన్నారు. జిల్లాలో 48 చెంచుగూడాలలో పదివేల మంది గిరిజనులు నివాసం ఉంటున్నారని పీఎం జన్మన్ కింద 527 గృహాలు నిర్మాణం చేసి ఇచ్చేందుకు ఏజెన్సీలు ముందుకు రావాలని ఇందుకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. పీఎం సూర్య గార్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికీ రుణాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో 21 పుణ్యక్షేత్రాలను అనుసంధానం చేస్తూ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు బ్యాంకర్లు తోడ్పాటు అందించాలన్నారు.జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ బ్యాంకర్లు, జిల్లా అధికారులు పరస్పర సమన్వయంతో కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. సమన్వయ లోపం ఏర్పడితే లబ్ధిదారులకు నష్టం జరగడంతో పాటు దేశవృద్ధి రేటు కూడా కుంటు పడే అవకాశం ఉందన్నారు.అనంతరం వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు సంక్షేమ శాఖల అధికారులు ప్రభుత్వం కేటాయించిన లక్ష్యాలు, మార్గదర్శక సూత్రాలను బ్యాంకర్లకు వివరించారు.

# పదవ తరగతి పరీక్షలపై భయం వీడాలి

**భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ**




ఆత్మకూరుఫిబ్రవరి7 పల్లె వెలుగు పట్టణంలోని భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రజ్ఞ వికాసం పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ డి రాము మున్సిపాలిటీ కమిషనర్ రమేష్ బాబు ఎస్ వి డైరెక్టర్ సాయి ప్రణీత్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే దినేష్ కుమార్ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలపై భయం విడాలనివారన్నారుఈ సందర్భంగా శుక్రవారం నాడు స్థానిక తెరిసా జూనియర్ కళాశాల నందు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజ్ఞ వికాస పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించడం జరిగిందని వారు అన్నారు విద్యార్థులు భయాందోళన గురికాకుండా ప్రతి ఒక్కరు కూడా పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో పాల్గొని అందరు కూడా మంచి ర్యాంకులు సాధించాలని వారు అన్నారు జీవితానికి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మొదటి మెట్టు అని వారు అన్నారు దేనికైనా భయాందోళన చెందకుండా పోటీ పరీక్షలలో ముందుండి సమాజంలో జరిగే వాటిపై పోటీపడి విజయం సాధించాలని వారు సూచించారు అదేవిధంగా గెలుపు ఓటమి అనేది సహజం దేనికి కూడా మనం అధైర్య పడకూడదని వారు అన్నారు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రజ్ఞ వికాస నిర్వహించడం మంచిదని వారు అభినందనలు తెలిపారు ప్రతి ఒక్కరు కూడా పదవ తరగతి పరీక్షలు రాస్తున్నటువంటి విద్యార్థులు ఈ సమయంలో ఆరోగ్యాన్ని జాగ్రత్తగా ఉంచుకొని ప్రతిదీ టైం టేబుల్ ప్రకారం చదివి ఆరోగ్యంగా ఉండి మీరు అనుకున్న గోల్ సాధించాలని మీ తల్లిదండ్రులకు మరియు మీరు చదువుతున్న స్కూల్స్ కి మంచి పేరు తీసుకురావాలని మీ భవిష్యత్తుకు మంచి బాట వేసుకోవాలని వారు అన్నారు ఈ ప్రజ్ఞ వికాస పరీక్షలకు దాదాపు 400 మంది హాజరు అయ్యారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల అధ్యక్ష కార్యదర్శులు సాయి ప్రశాంత్ ఎస్ఎఫ్ఐ నాయకులు బాలాజీ అంజి దిలీప్ రవి చిన్న ఇరానో విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొన్నారు




# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు శుక్రవారం 17 నామినేషన్లు దాఖలు..

**ఇంతవరకు మొత్తం 22 నామినేషన్లు దాఖలు..**

ఏలూరు చీఫ్ బ్యూరో,ఫిబ్రవరి,7: పల్లె వెలుగు తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం 17 నామినేషన్లు దాఖలయ్యాయి. ఏలూరు కలెక్టరేట్లో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వారికి పేరాబత్తుల రాజశేఖర్ వారి తరఫున కాకినాడకు చెందిన ఎస్.వి. విశ్వనాథం నామినేషన్ దాఖలు చేశారు. పెద్దాపురంకు చెందిన వానపల్లి శివగంగవీరగణేష్, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన బందారు రామ్మోహన్ రావు, దొడ్డిపట్ల పెదలంకకు చెందిన నేతిపూడి సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు. ఏలూరుకు చెందిన పచ్చిగొల్ల దుర్గారావు, భీమవరం కు చెందిన బొమ్మిడి సన్నిరాజ్, రాజమండ్రికి చెందిన జి.వి. సుందర్, రామచంద్రపురం కు చెందిన కుక్కల గోవిందరాజు, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన కాండ్రేగుల నరసింహులు, జగ్గంపేటకు చెందిన గద్దే విజయలక్ష్మి, నర్సాపురం కు చెందిన కట్టా వేణుగోపాలకృష్ణ?, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన మాకే ప్రసాద్, పోలవరం కు చెందిన చిక్కాల దుర్గారావు, నిడదవోలుకు చెందిన తాళ్లూరి రమేష్, ఏలూరు కు చెందిన చిక్కా భీమేశ్వరరావు, ఇదిలా ఉండగా ఇదివరకే నామినేషన్ వేసిన కాకినాడకు చెందిన పేపకాయల రాజేంద్ర, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ములగల శ్రీనివాసరావు మరోసెట్టు నామినేషన్ ను సమర్పించారు. నామినేషన్ పత్రాలు సమర్పించిన అభ్యర్థులతో జిల్లా కలెక్టర్,



రిటర్నింగ్ అధికారి కె. వెట్రిసెల్వి ప్రమాణం చేయించారు. దీంతో నామినేషన్ల స్వీకరణ ప్రారంభం నాటినుండి ఇప్పటివరకు మొత్తం 22 నామినేషన్లు దాఖలయ్యాయి. కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, తదితరులు ఉన్నారు

# కొక్కిరంచలో ప్రత్యేక గ్రామ సభ



కొత్తపల్లి: పల్లె వెలుగు మండలంలోని కొక్కిరంచ గ్రామంలో తహసీల్దార్ ఉమారాణి ఆధ్వర్యంలో హంద్రీనీవా సుజల స్రవంతి యూనిట్-4 అధికారులు శ్రీశైలం జలాశయం నిర్మాణంలో భూములు కోల్పోయి నష్టపరిహారం పొందని రైతుల వివరాల సేకరణకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ. అప్పటి జలాశయం నిర్మాణంలో ఎంతో మంది రైతులు భూములు కోల్పోయి ఇప్పటి వరకు నష్టపరిహారం పొందని రైతులు ఉన్నారన్నారు. అధికారులకు వారి వివరాలను ఇస్తే నష్టపరిహారం అందేందుకు కృషిచేస్తామన్నారు. భూ నిర్వాసితులో సుమారు 313 మంది రైతులు ఈ గ్రామం నుంచి నష్టపరిహారం పొందలేదని వారిలో 167 మందికి నోటీసులు ఇచ్చామన్నారు. కాగా 15 మంది రైతులు వారి పూర్తివివరాలతో గ్రామ సభకు హాజరయ్యారన్నారు. వారి వివరాలను జిల్లా-అధికారులకు నివేదికలు ఇస్తామని వారికి త్వరలోనే నష్టపరిహారం అందేలా చూస్తామని చెప్పారు. ఈ గ్రామ సభలో హెచ్ఎన్ ఎస్ఎస్ యూనిట్ సభ్యులు రిటైర్డ్ తహసీల్దార్ విజయుడు, సర్వేశాఖ డీఐ శివశంకర్, డిప్యూటీ తహసీల్దార్ తాసీన్ అహమ్మద్, ఆర్ఐ సుందరరావు, వీఆర్వో వేణుగోపాల్, రైతులు పాల్గొన్నారు.



# మంత్రి నారా లోకేష్ చొరవతో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో సన్నబియ్యం

**డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు**

పాములపాడు ఫిబ్రవరి 7 పల్లె వెలుగు :-రాష్ట్ర ఐటీ %c% విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు చొరవతో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్నం భోజన పథకంలో ఇకపై సన్నబియ్యం అందుబాటులో ఉంటాయని సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ అవార్డు గ్రహీత %c% సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల్లో, కాలేజీలలో చదివే విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకంలో సన్న బియ్యం సప్లై చేయాలని మంత్రివర్గంలో చర్చ జరిగిందన్నారు. దీనికి సంబంధించిన మెనూలో తీసుకొచ్చిన మార్పులపై



కేబినెట్లో వివరించిన విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు వివరించారన్నారు. ప్రాంతాల వారీగా పిల్లలు ఇష్టపడి తినేలా మెనూలో మార్పులపై రాష్ట్ర మంత్రివర్గంలో నారా లోకేష్ ప్రస్తావన తీసుకురావడం జరిగిందన్నారు. నారా లోకేష్ బాబు సన్నబియ్యంపై మంత్రి నాదెండ్ల మనోహర్ సహకారం కోరడం జరిగిందన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రతిపాదనను బలపరిచి, అంగీకరించిన మంత్రులందరికీ నేను అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. ఎల్లప్పుడూ విద్యార్థుల కొరకు సన్నబియ్యం అందుబాటులో ఉంటాయని మంత్రి మనోహర్ ప్రకటించారన్నారు. రాష్ట్ర ఐటి %c% విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిపాదనతో ఇకపై చిన్నారులకు మరింత నాణ్యమైన భోజనం లభిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా పేద విద్యార్థుల ఆకలి తీరి, వారి బాగా చదువుకోవడానికి ఉన్నత చదువులు చదువుకోడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

# వెట్టిచాకిరి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

**సమాజ శ్రేయస్సుకు పాటుపడాలి..**

ఏలూరు చీఫ్ బ్యూరో,ఫిబ్రవరి,7: పల్లె వెలుగు బాల బాలికలతో పనిచేయించడం చట్టరీత్యా నేరమని వారు తప్పనిసరిగా చదువుకునే విధంగా చట్టాలు ఉన్నాయని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి అన్నారు. శుక్రవారం వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలన దినోత్సవం సందర్భంగా వెట్టి చికిరీ వ్యవస్థ పై గోడ పోస్టర్ ను ఆమె విడుదల చేశారు. ఈ సందర్భంగా జెసి ధాత్రిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వెట్టి చికిరీ వ్యవస్థ నిర్మూలనకు ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించాలన్నారు. బాల కార్మిక వ్యవస్థ ను పూర్తిగా రూపుమాపేందుకు సంబంధిత అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి సమాజ శ్రేయస్సుకు పాటుపడాలన్నారు. సమాజంలో వెట్టిచాకిరి కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉప కార్మిక కమీషనర్ పి. శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఏ. శ్రీనివాస్, ఏలూరు ఆర్డీఓ అచ్యుత అంబరీష్, సిడబ్ల్యూసి చైర్మన్ పి. వెంకటేశ్వర రావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బా రావు, మహిళా పోలీస్ ఎస్ఐ వి. కాంతిప్రియ , ఐసిడిఎస్ పిడి పి. శారద, డిసిపిఓ సూర్యచక్రవేణి, పలువురు కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు..



## వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ గంగుల మాజీ ఎమ్మెల్యే గంగుల నాని





**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 7పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి కళ్యాణ మండపంలో దొర్నిపాడు గ్రామానికి చెందిన కాకనూరు రామ మనోహర్ రెడ్డి కుమారుడు మరియు చాకరజువేముల గ్రామానికి చెందిన భూమా ప్రసాద్ రెడ్డి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసన మండలి సభ్యులుగంగుల ప్రభాకర్ రెడ్డి ఆళ్ల గడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి , అలాగే నంద్యాలలో రాజారెడ్డి ఫంక్షన్ హాల్ లో సిరివెళ్ల మండలం కామినేని పల్లె గ్రామ నాయకులు కరణం సుబ్బరాయుడు కుమారుని వివాహానికి హాజరై నూతన వధువు వరులను ఆశీర్వదించారు వైయస్సార్ కళ్యాణమండపంలో బండి ఆత్మకూరుకు చెందిన ముత్యాల వెంకట సుదర్శన్ రెడ్డి కుమారి వివాహానికి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ గోపవరం నరసింహారెడ్డి కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి గంగుల రామిరెడ్డి వైకాపా నాయకులు పాల్గొన్నారు

## వాహానికి హాజరైన అర్జున్ అమర్నాథ్ రెడ్డి



**పల్లె వెలుగు ఫిబ్రవరి 07** డోన్ మండలం ఎద్దు పెంట గ్రామం లో పర్యటించిన మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు అర్జున అమర్నాథ్ రెడ్డి, అనుంపల్లి గ్రామం నందు పెద్ద రంగన్న కుమారుడి వివాహానికి హాజరై నూతన వరుడుని ఆశీర్వదించారు. అలాగే ఎద్దు పెంట గ్రామం నందు ఇటీవల యాక్సిడెంట్ కు గురైనటువంటి మెకానిక్ శ్రీను ని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి అలాగే ఎద్దు పెంట గ్రామం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది.పార్టీ అన్ని విధాలా అండగా ఉంటమని 2029 ఎన్నికలలో మరలా మన ప్రభుత్వం ఏర్పడుతుందని నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## దేవస్థానము వైద్యశాలకు పరికరాలు అందజేత



**శ్రీశైలం ఫిబ్రవరి 7పల్లె వెలుగు** (07.02.2025) శ్రీ ఇందుకూరి సిద్ధారెడ్డి, హైదరాబాద్ వారు దేవస్థానం వైద్యశాలకు వైద్యపరికరాలను అందజేశారు. వివిధ రక్తపరీక్షలకు సంబంధించిన హెమటాలజీ అన్లైజర్ పరికరాన్ని మరియు మూత్రపరీక్షలకు సంబంధించిన యూరిన్ కెమెస్ట్రీ ఆటోమేటేడ్ అన్లైజర్ పరికరాలను వీరు అందజేయడం జరిగింది. వీటి విలువు సుమారు రూ.4 లక్షలని దాతలు తెలియజేశారు. ఈ మేరకు ఆయా పరికరాలను కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం. శ్రీనివాసరావుకు అందజేయడం ఈ సందరరేగా కార్యనిర్వ హణాధికారివారు మాట్లాడుతూ దాతలు అధునాతన పరికరాలను అందజేయడం ద్వారా వైద్యశాలలో స్థానికులకు మరియు యాత్రికులకు మరింత మెరుగైన సేవలు అందించే వీలు కలిగిందన్నారు. దాతలకు కార్యనిర్వహణాధికారివారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో ప్రజాసంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు, పర్యవేక్షకులు గంజిరవి, ఎం. శ్రీనివాసరావు, దేవస్థాన వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న అపోలో వైద్యులు, డా. సాయికిషన్, డా. సంఘమేష్ దేవస్థానం వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహానంది పుణ్యక్షేత్రంలో జడ్జి రాధా రాణి పూజలు

**మహానంది,ఫిబ్రవరి 7 పల్లె వెలుగు :-** మహానంది పుణ్యక్షేత్రంలో నంద్యాల జడ్జి రాధా రాణి శుక్రవారం కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు.ముందుగా వీరికి ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లకు అభిషేకం,కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు.పూజలు అనంతరం వేదపండితులు వేద ఆశీర్వచనాలు చేసి,తీర్థప్రసాదాలు అందజేశారు.



## బంగారు వస్తువులు సమర్పణ



**శ్రీశైలం ఫిబ్రవరి 7 పల్లె వెలుగు** (07.02.2025)న శ్రీ జె.సి. అశ్విత్రెడ్డి, శాసనసభ్యులు మరియు శ్రీ జె.సి. ప్రభాకరరెడ్డి, తాడిపత్రి, అనంతపురం జిల్లా వారు 379 గ్రాములతో తయారు చేయించిన బంగారు కూర్మ సింహాసనం, మరియు 249 గ్రాములతో తయారు చేయించిన బంగారు పళ్ళెమును దేవస్థానమునకు సమర్పించారు. అమ్మవారి ఆలయప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో దాతలు ఈ కూర్మ సింహాసనం మరియు ఈ పళ్ళెమును కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం. శ్రీనివాసరావు, అమ్మవారి ఆలయ ప్రధానార్చకులు శ్రీ మార్కండేయస్వామి వార్లకు అందజేయడం జరిగింది. అనంతరం వారికి వేదాశీర్వచనముతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో సహాయ కార్యనిర్వహణాధికారి బి. మల్లికార్జునరెడ్డి, ప్రజాసంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## ముందస్తు జాగ్రత్తల ద్వారా అగ్ని ప్రమాదాలను నివారించవచ్చు: సీపీ సుధీర్ బాబు ఐపీఎస్

### సత్వర స్పందన ద్వారా నష్టతీవ్రతను తగ్గించవచ్చు అధికారులు మరియు సిబ్బంది విపత్తు నిర్వహణ విధానాల మీద సంపూర? అవగాహన కలిగి ఉండాలి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పల్లె వెలుగు ఫిబ్రవరి 07:** ఇటీవల తరచుగా అగ్ని ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో విపత్తు నిర్వహణ కొరకు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు మరియు నష్ట నివారణ కొరకు తీసుకోవాల్సిన అత్యవసర చర్యల గురించి అవగాహనా కల్పించారు. అందులో భాగంగా కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ రాచకొండ కార్యాలయంలో రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసిపిలు మరియు కమిషనరేట్ పరిధిలోని అందరు అధికారులతో వీడియో కానారేన్స్ ద్వారా విపత్తు నిర్వహణ చర్యల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ పెట్రోలియం సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ విపత్తు నిర్వహణ బ ృంద ప్రతినిధులు తాము పాటించే విపత్తు నిర్వహణ విధానాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలు అనేవి ఆకస్మాత్తుగా సంభవించేవని, సరైన అవగాహన లేకపోవడం వల్ల ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా జరిగే ప్రాణనష్టం మరియు ఆస్తినష్టం అత్యధికంగా ఉంటుందని పేర్కొన్నారు. కర్మాగారాల్లో, పారిశ్రామిక వాడల్లో అకస్మాత్తుగా జరిగే అగ్నిప్రమాదాలను అదుపు చేయడంలో సరైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల మరియు విపత్తు నిర్వహణ బ ృందాలకు సత్వరమే సమాచారం అందించకపోవడం వల్ల నష్టం మరింతగా పెరుగుతోందని తెలిపారు. పారిశ్రామిక వాడల్లో జరిగే బాయిలర్ పేలుళ్ల వల్ల సమీప కర్మాగారాలకు మంటలు అంటుకోవటంతో ప్రాణనష్టం, ఆస్థినష్టం అధికంగా జరుగుతోందని అన్నారు. పెట్రోలియం కర్మాగారాల్లో జరిగే ప్రమాదాలు మరియు పెట్రోలియం ఉత్పత్తులను ట్యాంకర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు సరఫరా చేసే సమయంలో జరిగే రోడ్ల ప్రమాదాలలో సంభవించే అకస్మాత్తు భారీ అగ్నిప్రమాదాల వల్ల సామాన్య ప్రజల వాహనాలు మంటల్లో చిక్కుకోవడంతో పాటు భారీస్థాయిలో ట్రాఫిక్ జామ్ వంటి పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. సంఘటనా స్థలానికి వీలైనంత తక్కువ సమయంలో చేరుకోవడం ద్వారా ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చని కాబట్టి అధికారుల స్పందన వేగంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో అత్యవసర విపత్తు నిర్వహణలో పాల్గొనే సిబ్బంది తగిన జాగ్రత్తలు మరియు శిక్షణ తీసుకోకపోవడం వల్ల వారు కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉందని కాబట్టి వారు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. విపత్తు నిర్వహణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అందరూ అవగాహన పెంచుకోవాలని, అధికారులు తమ సిబ్బందికి ఎప్పటికప్పుడు అంతర్గత శిక్షణ కార్యక్రమాల ద్వారా శిక్షణ ఇవ్వాలని సూచించారు. పెట్రోలింగ్ వాహనాల్లో విపత్తు నిర్వహణ కిట్లను అందుబాటులో ఉంచాలని, విపత్తు నిర్వహణ మరియు అగ్ని మాపక సేవల శాఖ ద్వారా రాచకొండ పరిధిలో నివాస గ ృహాలు, పరిశ్రమలు, పాఠశాలలు, గోదాములు, షాపింగ్ కాంప్లెక్స్ లు మరియు ఇతర ప్రదేశాల్లో అకస్మాత్తుగా సంభవించే అగ్ని ప్రమాదాలను నివారించడానికి అవగాహన కార్యక్రమాలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి విపత్తు నిర్వహణ ప్రమాణాల ప్రకారం జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి అగ్ని ప్రమాదం జరిగినా తక్షణమే 101 టోల్ ఫ్రీ నంబర్ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ మల్కాజ్గిరి పద్మజ ఐపిఎస్, డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర ఐపిఎస్, డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, డిసిపి ఎస్ఓటి 1 రమణారెడ్డి, ఎస్బి డిసిపి నరసింహారెడ్డి, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్, డిసిపి అడ్మిన్ ఇందిర, అదనపు డీసీపీ అడ్మిన్ శివకుమార్, ఏసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్, ఏసిపి సి.సి.ఆర్.బి రమేష్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో పర్యటించిన ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల.రాంబాబు....

**ములుగు జిల్లా బ్యూరో : ఫిబ్రవరి 7 పల్లె వెలుగు** ములుగు జిల్లాలో నేడు ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల. రాంబాబు పర్యటించడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా వాజేడు,వెంకటాపురం, ఏటూరు నాగారం మండలాలలోని వివిధ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, కళాశాలలు,గురుకులాలు, స్పోర్ట్స్ కళాశాల, ఐటిఐ కళాశాలలను, జిల్లా పరి షత్ పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, వారి సమస్యల గురించి వాకబు చేయడం జరిగింది. అక్కడున్న బోధన సిబ్బందితో కూడా సమావేశమై అక్కడి పరిస్థితుల గురించి తెలుసుకోవడం జరిగింది. తదనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ " స్థానికంగా ఉన్న పాఠశాలలు కళాశాలల్లో అనేక సమస్యలు తిష'వేశాయని వాటిని ప్రభుత్వం పట్టించుకోవట్లేదన్నారు. ఇక్కడున్న ఆదివాసీ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంక్ గానే చూస్తుంది తప్పితే వారి సమస్యలను పరిష్కరించడం మీద దృష్టి సారించట్లేదన్నారు. ఈ జిల్లాలో ఏర్పాటు చేసిన సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం ఎబివిపి పోరాట ఫలితమే అన్నారు. ఎప్పుడో విశ్వవిద్యాలయ కార్యక లాపాలు ప్రారంభం కావాల్సిందని గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అయ్యిందన్నారు. ఈ విశ్వ విద్యాలయం వల్ల గిరిజన, ఆదివాసీల సంస్కృతిపై, జీవన స్థితిగతులపై అనేక పరిశోధనలకు ఆస్కారం లభించిందన్నారు.భారత రాజ్యాంగం అడవి బిడ్డలకు కల్పించిన హక్కులను ఈ ప్రభుత్వం కాలరాస్తున్నదన్నారు.స్వయంగా ఆదివాసీ బిడ్డ ఇక్కడ నుండి ప్రాతినిధ్యం వహిస్తూ రాష్ట్ర మంత్రిగా ఉన్నప్పటికి సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు. వెంటనే ఏజెన్సీ డీఎస్సీ నిర్వహణకు చొరవ తీసుకోవాలన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఇరిగేల సోదరులు



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 7 పల్లె వెలుగు** శ్రీ అహోబిల లక్ష్మీ నరసింహ స్వామి పారువేట ఉత్సవాలలో భాగంగా ఎస్ లింగం దీన్నే గ్రామానికి విచ్చేసిన స్వామివారికి సాదర స్వాగతం పలికిన ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ నాయకులు ఇరిగెల రామచంద్రారెడ్డి ఇరిగెల శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో రెడ్డి దస్తగిరి దూదేకుల సీతన్న మిద్దె రామ పుల్లయ్య జానకి రాముడు తదితరులు పాల్గొన్నారు.

## గీత కులాల మద్యం షాపుల కోసం దరఖాస్తుల స్వీకరణ

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 7 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలో



గీత కులాలకు కేటాయించిన మద్యం షాపు గడువు ఈనెల 8 న సాయంత్రంతో ముగుస్తుందని ఆళ్లగడ్డ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సి.ఐ. విజయ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం షాపు రిటైల్ మార్జిన్ 10% నుండి 14% వరకు పెంచడం జరిగిందన్నారు. 8న రెండవ శనివారం బ్యాంకులకు సెలవు దృష్ట్యా ఆసక్తి గలవారు శుక్రవారం సాయంత్రంలోపే దరఖాస్తు చేసుకోవాలని సీఐ విజయకుమార్ విజ్ఞప్తి చేశారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల.



**సిరివెళ పల్లె వెలుగు** సిరివెళ్ల మండల పరిధిలోని గోవిందపల్లి గ్రామంలోని గోవిందానంద ఆశ్రమంలో ఈనెల 16వ తేదీ ఆదివారం నాడు సిరివెళ్ల ప్రఖండ స్థాయి కార్యకర్తల పరిచయ అభ్యాస వర్గ కార్యక్రమం ఏర్పాటు గురించి బాధ్యత గల కార్యకర్తలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అలాగే వచ్చేనెల అనగా మార్చి 17వ తేదీ నుండి 24వ తేదీ వరకు గోవింద పల్లె గ్రామంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగే శ్రీరామ నామ జప సాప్తాహ కార్యక్రమం కు సంబంధించిన కరపత్రం ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు శ్రీ బుగ్గన చంద్రమౌళీశ్వర రెడ్డి,జిల్లా కార్యదర్శి కిషోర్ కుమార్ , విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు వైవి రామయ్య, బజరంగ్దళ్ నంద్యాల జిల్లా సంయోజక్ భోగి రెడ్డి నాగిరెడ్డి, సహ సంయోజక్ కమతం రాజశేఖర్ రెడ్డి,మహానంది కండ కార్యవాహ శ్రీ కాశయ్య ,విశ్వహిందూ పరిషత్ జిల్లా సత్సంగ్ ప్రముఖ సత్యనారాయణ పాల్గొన్నారు.

## తిరుమలలో దంపతుల ఆత్మహత్య





**తిరుమల: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 7 పల్లె వెలుగు** తిరుమలలో ఎవరూ ఊహించని ఘోరం జరిగింది. శ్రీవారి దర్శనానికి వచ్చిన దంపతులు తిరుమల కాటేజీలోనే ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. తిరుపతి అబ్బన్న కాలనీకి చెందిన రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు నాయుడు (60), ఆయన భార్య అరుణ (55) తిరుమల శ్రీవారి దర్శానికి వచ్చారు. నందకం అతిథి గ ృహంలోని గది నెంబర్ 203ను అద్దెకు తీసుకున్నారు. ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. తిరుపతి నుంచి తిరుమల కొండపైకి వచ్చి కాటేజీలో ఆత్మహత్య చేసుకోవటం, అందులోనూ భార్యాభర్తలు ఇలా తిరుమలలో చనిపోవాలని నిర?యించుకోవటం చర్చనీయాంశంగా మారింది. ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకని మ ృతదేహాలను పోస్టుమార్టం కోసం తిరుపతి ఆస్పత్రికి తరలించారు. ఆత్మహత్య సమాచారాన్ని తిరుపతిలో కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు పోలీసులు. పిల్లలు, బంధువులు కొండకు వచ్చి పోలీస్ విచారణకు హాజరయ్యారు.

# పెళ్లి శుభకార్యాలకు హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క





**ములుగు జిల్లా బ్యూరో : ఫిబ్రవరి 7పల్లె వెలుగు** ములుగు మండలం లోని కాశిందేవిపేట గ్రామానికి చెందిన ములుగు సహకార సంఘం వైస్ చైర్మన్ మర్రి రాజు కూతురి కర? వేదన కార్యక్రమానికి హాజరై అదే విధంగా జంగాల పల్లి లో రెడ్ మిక్స్ ప్లాంట్ ను ప్రారంభించిన మంత్రి వర్యులుసీతక్క గోవింద రావుపేట మండల పరిధిలోపి ఎస్ ఆర్ గార్డెన్ లో సమ్మిరెడ్డి కూతురి వివాహానికి హాజరైన అనంతరం ఏటూరు నాగారం మండల యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బండారి లక్ష్మణ్ బాబు (లక్కీ) వివాహానికి హాజరై నూతన వదు వరులను ఆశీర్వదించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ కార్యక్రమంలో హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్య క్షులు పైడాకుల అశోక్ గారు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పాత లీకేజీ పైపులైన్ కు మరమ్మత్తులు చేయించిన సర్పంచ్

**శిరివెళ్ళ :** మండల పరిధిలోని కోటపాడు గ్రామ పంచాయతీ లో పాత పైపులు పగిలి లీకేజీ కావడంతో సర్పంచ్ దూదేకుల హుస్సేన్ బి గురప్ప వాటికి మరమ్మత్తులు చేయించి ప్రజలకు త్రాగు నీటి సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ %ణ+ూ% మాట్లాడుతూ... గ్రామంలో పలుచోట్ల పాత పైపులు పగిలి నీటి కోసం గ్రామ ప్రజలు అవస్థలు పడుతున్న విషయం తెలిసిన వెంటనే సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. త్రాగు నీటి కోసం ప్రజలు ఇబ్బంది పడకూడదు అనే సంకల్పంతో తాను వెంటనే స్పందించి పైపులు పగిలిన చోట మరమ్మతులు చేయించడం జరిగింది అన్నారు. అలాగే గ్రామంలో పర్యటించి సమస్యలను గుర్తించడం జరిగింది అని తెలియజేశారు. గ్రామస్థులకు నీటి సమస్యను పరిష్కరించడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించింది అన్నారు. పంచాయితీ పరిధిలోని ఎలాంటి సమస్యలు వున్నప్పటికీ తమ ద ృష్టికి వస్తే వెంటనే స్పందించి వాటి పరిష్కారానికి క ృషి చేస్తానని ఆయన తెలియజేశారు. ప్రజలు తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నాను అని సర్పంచ్ %ణ+ూ% అన్నారు. కోటపాడు గ్రామ



# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఉపకులాలకు న్యాయం చేయాలి

## జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రమేష్ ఎస్సి ఉప కులాలను గుర్తించి నందుకు వర్గీకరణ ను స్వాగతిస్తున్నాం



**ములుగు జిల్లా బ్యూరో: ఫిబ్రవరి 7( పల్లె వెలుగు)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ విధానం ద్వారా మమ్మల్ని మరింత వెనుకకు నెట్టి వేసి, మాకుతీవ్ర అన్యాయాన్ని, ఆవేదనను మిగిల్చింది. మాల మాదిగ కుల లా తరువాత అత్యంత అధిక జనాభా కలిగిన గోసంగి కులాన్ని కేవలం 23.351 జనాభాగా చూయించడం చాలా బాధాకరం ప్రభుత్వం 2011 లెక్కలు పరిగణన లోకి తీసుకున్నప్పుడు 2024 లో కులగణన ఎందుకు చేశారు.. బిసి లకు కొత్తలెక్కలు, ఎస్సీ లకు పాత లెక్కలు ఎందుకు? జస్టిస్ షమీమ్ అక్తర్ కమీషన్ కు అన్ని ఉపాకులాలలు మాల, మాదిగాలతో సంభందం లేకుండా ప్రత్యేక విభాగం లో ఉంచమని కోరుతున్నాము. కానీ కమీషన్ అందుకు భిన్నంగా వ్యవహారించింది ఎవరి ప్రయోజనం కోసం ఉపాకులాలు మాల మాదిగల్తో సమానంగా పోటీ పడగలరా.... అటువంటప్పుడు వారితో ఎందుకు చేర్చారు..? మా జానాభా ఆధారంగా మా వాటా ఇవ్వకుండా ఎందుకు మా గొంతు నొక్కారు..?2024 లెక్కలు ఎందుకు బహిర్గతం చేయలేదు. సుప్రీం కోర్టు నిబంధనలకు అనుగుణంగా కమీషన్ నడుచుకుంటే... ఉద్యోగ, రాజకీయ రంగాలలో మా స్థిగతులను, వెనుక బాటు తనాన్ని ఎందుకు పరిగణన లోకి తీసుకోలేదు...? ఎస్ సి ఉపకులలకి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని 2024 జనాభా లెక్కల ప్రకారం మా గోసంగి కులానికి న్యాయం చేయాలని ప్రభుత్వం కోరుతున్నాం మాల మాదిగ లతో పోటీ పడే స్థితి కి ఇంకా ఉపకులలు ఎదగలేవని ప్రభుత్వం గుర్తించాలని కోరుతున్నాం

# నులిపురుగుల నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలి

**-ఎంపీడీవో దాసరి మేరి**

**-పిల్లలకు నులిపురుగుల మందులు తప్పనిసరి**



**కొత్తపల్లి: పల్లె వెలుగు).** నులిపురుగుల నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలని ఎంపీడీవో దాసరి మేరి ఎర్రమఠం వైద్యాధికారి జబీర్ భాష కొత్తపల్లి వైద్యాధికారి మహమ్మద్ బేగ్ అన్నారు శుక్రవారం మండల కేంద్రమైన ఎంపీడీవో ను జాతీయ నులి పురుగుల దినోత్సవం గురించి వైద్యులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే అన్ని గ్రామాల్లో ఉన్న పలు శాఖల అధికారులకు సమాచారం ఇవ్వాలని ఎంపీడీవోకు వివరించడం జరిగిందన్నారు. ప్రతి శాఖ అధికారి వైద్య శాఖ బ ృందంతో కలిస్తే నులిపురుగుల నిర్మూలనకు ప్రత్యేక క ృషి చేయవచ్చు అన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోజు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించుకోవాలి అన్నారు. ఆరోజు వేయించుకొని వారికి మరొక తేదీన వేయడం జరుగుతుంది అన్నారు.

# సబ్సిడీ రుణాల దరఖాస్తు గడువు 12 వరకు పొడిగింపు . ఎంపీడీవో గోపికృష్ణ



**జూపాడుబంగ్లా ఫిబ్రవరి 7 పల్లె వెలుగ** మండలంలోని అర్హులైన వారు సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో డి గోపికృష? ఓ ప్రకటనలో తెలిపారు. సబ్సిడీ కింద ఓ బిసి లతోపాటు కామారెడ్డి బ్రాహ్మణ కాపు తదితర కులాల వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈనెల 12 వరకు పొడిగిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఆయా కులాల యువతీ యువకులు గమనించి సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు.

# శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టా



**మేడ్చల్ నియోజకవర్గ ఫిబ్రవరి 07:పల్లె వెలుగు** మేడ్చల్ నియోజకవర్గంలో గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ అర్కలగూడెం గ్రామము, లో శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టా వారి విగ్రహ,నవగ్రహ, ప్రతిష‘ కార్యక్రమ మహెూత్సవం లో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ శుక్రవారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్,తూంకుంట మున్సిపాలిటీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి,కౌన్సిలర్ లక్కిరెడ్డి శ్రీలత శ్రీనివాస్ రెడ్డి, బాపురెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఎల్లమ్మ స్వామి లింగమయ్య గుడిలో పూజలు చేసిన బుగ్గన అర్జున్ రెడ్డి.



**బేతంచెర్ల ఫిబ్రవరి 7 పల్లె వెలుగు** బేతంచెర్ల మండల పరిధిలోని గూటుపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ, లింగమయ్య స్వామి ఆలయాల ప్రతిష‘ సందరర్భంగా గ్రామస్థుల ఆహ్వానం మేరకు మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కుమారుడు బుగ్గన అర్జున్ రెడ్డి, ఎంపీపీ బుగ్గననాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ ఛైర్మన్ చలంరెడ్డి హాజరయ్యారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరర్భంగా వారికి తీర్థప్రసాదాలు అందజేసి గ్రామ సర్పంచ్ శ్రీరాములు సత్కరించారు. ఈ కార్యక్రమంలోవైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీక ృష?, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి, వైయస్సార్సిపి టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుసేన్ వైఎస్ఆర్సిపి నాయకులు మర్రికుంట మురళీధర్ రెడ్డి, పిక్కిలి మనోహర్ నాయుడు, ఎద్దులన్న,మహేంద్ర నాయుడు,నిరంజన్ బొద్దుల రమేష్, మరియు గూటుపల్లి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# అహెూబిలంలో లాడ్జిలు తనిఖీ చేసిన అధికారులు

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 7 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహెూబిలంలో అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా లాడ్జీలు నిర్మిస్తున్నట్లుగా కొన్ని పత్రికలలో కథనాలు వెలవడంతో శుక్రవారం అధికారులు స్పందించారు. లాడ్జిలను తనిఖీలు చేసి అనుమతి లేని వాటికి నోటీసులు ఇచ్చారు. రెండు లేదా మూడు రోజుల్లో లాడ్జీలకు సంబంధించిన అనుమతులు ఉంటే తీసుకురావాలని అధికారులు లాడ్జి నిర్వాహకులకు సూచించారు. అనుమతులు లేకుండా నిర్మించిన వాటికి నోటీసులు ఇచ్చి సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో పంచాయతీ సెక్రెటరీ ఈ ఓ ఆర్ డి తదితరులు పాల్గొన్నారు.







# మహానంది క్షేత్రంలో వైభవంగా పల్లకి సేవ



**మహానంది ఫిబ్రవరి 7 పల్లె వెలుగు :-** మహానంది క్షేత్రంలో శుక్రవారం రాత్రి పల్లకీ సేవను ఆలయ వేదపండితులు,అర్చకులు వైభవంగా నిర్వహించారు.ఆలయ అలంకార మండపంలో శ్రీ కామేశ్వరీ సహిత మహానందీశ్వర స్వామివారి ఉత్సవ మూర్తులను పల్లకిలో ఆశీనులు గావించి,విశేష పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తుల శివనామస్మరణ మధ్య పల్లకీ ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# 30 కోట్లు విలువ చేసే స్థలాన్ని డాక్టర్ మధుసూదన్ రావు కబ్జా చేశారు.

**సవరణ డాక్యుమెంట్స్ సృష్టించి కబ్జా చేశారు.**

**అప్పటి డిటి రమాదేవి,సబ్ రిజిస్ట్రార్ సునంద ప్రధాన పాత్ర పోషించారు.**

**110/55 సర్వే నంబర్ లో 5.60 సెంట్లు కబ్జాకు గురైంది.**

**సర్వే కొలతలు చేయకుండా అడ్డుకున్న అప్పటి ఎమ్మెల్యే శిల్పా రవి.**

**న్యాయం చేయాలని వేడుకున్న కత్తి శ్రావణి.**

**నంద్యాల నంది పత్రిక ఇన్‌ఛార్జ్**

నంద్యాల మండలం రైతు నగర్లో 30 కోట్లు విలువ చేసే నా స్థలాన్ని డాక్టర్ మధుసూదన్ రావు కబ్జా చేశారని కత్తి శ్రావణి ఆరోపించారు.డాక్టర్ కు అప్పటి ఎమ్మెల్యే శిల్పా రవి, డిటీ రమాదేవి,సబ్ రిజిస్ట్రార్ సునందా,అప్పటి సి ఐ ప్రభాకర్ రెడ్డి సహాయ సహకారాలు అందించారని మీడియా ముందు పేర్కొన్నారు.స్థానిక ఒక లాడ్జి లో కత్తి శ్రావణి పాత్రికేయుల సమావేశంలో ఆరోపించింది.ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ రైతు నగర్ లో మా పూర్వీకులకు చెందిన 110/55 లో డాక్యుమెంట్ నంబర్ 75/1990.56 పేరుతో డాక్యుమెంట్స్ ఉన్నాయని అన్నారు.మా స్థలాన్ని డాక్టర్ మధుసూదన్ రావు కబ్జా చేశారని.ఆరోపించారు.ప్రస్తుతం నేను ఆళ్లగడ్డలో ఉండడం వల్ల మా స్థలం కబ్జాకు గురైందని 2019 లో తెలిసిందని అన్నారు.న్యాయం కోసం తహశీల్దార్ కార్యాలయానికి వెళితే అప్పటి తహశీల్దార్ శ్రీనివాసులు మీరు వైసిపి కార్యకర్తనా,టిడిపి కార్య కర్త నా అని అడిగారని అన్నారు.వైసిపి కార్యకర్త అయితే ఎమ్మెల్యే నుంచి లెటర్ తీసుకొస్తే న్యాయం చేస్తామని,టిడిపి కార్య కర్త అయితే న్యాయం జరగదని చెప్పారని అన్నారు.50 లక్షలు లంచం తీసుకొని అప్పటి డీటి రమాదేవి ఆన్లైన్ చేశారని ఆరోపించారు.అప్పట్లో అర్.ఓ.అర్ కేసు నడుస్తుండగా పొజిషన్లో ఉన్నట్టు డాక్యుమెంట్ స ృష్టించారని ఆరోపించారు.అప్పటి సబ్ రిజిస్ట్రార్ సునంద బలవంతంతో డాక్యుమెంట్ రైటర్ సుమన్ తో డాక్యుమెంట్ రాయించి రిజిస్టర్ చేశారని ఇది తప్పు మేడం అని సుమన్ చెప్పినా ఏమి కాదని రిజిస్టర్ చేశారని అన్నారు.సుమన్ చెప్పిన విషయాలు ఆధారాలతో సహా ఉన్నాయని మీడియా కు చూపించారు.సవరణ డాక్యుమెంట్ స ృష్టించి కబ్జా కు పాల్పడ్డారని ఆరోపించారు.అర్.ఓ.అర్ కేసు విచారణ తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసి డొర్లు మూసి అప్పటి సి ఐ ప్రభాకర్ రెడ్డి ఎలా వస్తారని ప్రశ్నించారు.మా పూర్వీకులు కత్తి పెద్ద వీరారెడ్డి,చిన్న వీరా రెడ్డి ఈసి లో అమ్మినట్లు ఉందా,వీరికి ఎలా వచ్చింది,లింకులు కూడా లేవన్నారు.1956 లో మా పూర్వీకులు కత్తి శ రబారెడ్డి పేరు న డాక్యుమెంట్స్ ఉన్నాయని చూపించారు.డాక్టర్ మాత్రం వెంకటేశ్వర్లు నుంచి సుబ్బారావు కొన్నారని ఆయన నుంచి మేము కొన్నమని చెపుతున్నారని అన్నారు.గతంలో పని చేసిన ఎమ్మార్వో రవి కుమార్ అర్.ఓ.అర్ లో గతంలో ఎవరికి అన్నలేదని చెపుతూ సర్వే చేస్తే 1.50 సెంట్లు ఎక్కువగా ఉందని చెప్పారన్నారు.అప్పట్లో సర్వే చేయకుండా శిల్పా రవి అడ్డుకున్నారని,నేను చెప్పినా సర్వే చేయిస్తావా అని అప్పటికి, అప్పుడు రవి కుమార్ ను ట్రాన్స్ఫర్ చేయించారని ఆరోపించారు.సేవా ముసుగులో డాక్టర్ మధుసూదన రావు,ఆయన బావమరిది బొగ్గరపు నాగరాజు చేస్తున్న కబ్జాలు అన్ని ఇన్ని కాదన్నారు.నా పై కేసులు పెట్టారు.రౌడి షీట్ ఓపెన్ చేయించి స్మశానంలో చంపి పడేసిన దిక్కెవరు అని ఒక ఆడపిల్లను అని చూడకుండా బెదిరించారని వాపోయారు.పాత అడం గల్ లో మా పేర్లే ఉన్నాయని అన్నారు.మా స్థలం ఎక్కడికి పొదు అనే ధీమాలో ఉంటే పాస్ పుస్తకాలు పుట్టించారని అన్నారు.మా పూర్వీకులు అప్పట్లో మసీదు పురంలో ఉండడం వల్ల చాబోలు,సిరువెళ్ళ,సాంబవరం



గ్రామాల్లో పొలాలు ఉన్నాయని అన్నారు.మా పూర్వీకులకు చబోలు గ్రామానికి చెందిన చిట్టేపు అంకమ్మ, చిట్టేపు వెంకటరెడ్డి మా పూర్వీకులకు దాన విక్రయం చేశారని అన్నారు. డిటి రమాదేవి కి నంది ప్యారడైజ్ లో 1.50 లక్షలు పెట్టీ ఇల్లు కొనుగొలుచేసిందని ఆరోపించారు.గతంలో న్యాయం కోసం కలెక్టర్,ఎస్పీ,జేసీ ద ృష్టికి తీసుకొని వెళ్ళినా న్యాయం జరగలేదని వాపోయింది.అప్పటి ఎస్పీ రఘు వీరారెడ్డి కి పిర్యాదు చేయడానికి వెళితే పిర్యాదు తీసుకోకుండా శిల్పా రవి అడ్డు పడ్డారని అన్నారు.ఇదే కాకుండా తోట దామోదర్,పార్ధసారథి లకు 55 సర్వే నంబర్ లో ఇక్కడినుంచి వచ్చింది అధికారులు తెలుసుకోవాలని అన్నారు.సేవా ముసుగులో డాక్టర్ మధుసూదన రావు, ఆయన బావ మరిది బోగ్గరపు నాగరాజు చేస్తున్న కబ్జాలు అన్నీ ఇన్ని కవని అధికారులు ప్రత్యేక ద ృష్టి పెట్టు బాధితులకు న్యాయం చేయాలని కోరారు.డాక్టర్ కు సహకరించిన అందరి గురించి విచారించాలని కోరారు.ఒక మహిళకు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్,ఎన్.ఎం.డి.ఫరూఖ్,ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ న్యాయం చేస్తారని ఆశిస్తున్నానని అన్నారు.నేను చెప్పిన విషయాలు అధికారులు విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు.

# పుట్ ఫారం గ్రామంలో సమ్మక్క సారక్కల జాతర : పూజారి ఈసం సమ్మయ్య




**ములుగు జిల్లా బ్యూరో: ఫిబ్రవరి 7 పల్లె వెలుగు** గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామపంచాయతీ పరిధిలోని పుట్ ఫారం గ్రామంలో చల్వాయి మాజీ సర్పంచ్ పుట్ ఫారం సమ్మక్క సారక్క దేవాలయ పూజారి ఈసం సమ్మయ్య ఆధ్వర్యంలో సమ్మక్క సారక్క జాతర పుట్ ఫారం గ్రామం నందు బుధ గురువారాల్లో రెండు రోజులు ఘనంగా పూజలు నిర్వహించినారు. దగ్గర్లో ఉన్న గ్రామాలప్రజలు పెద్ద ఎత్తున హాజరైనరు పుట్ ఫారంలో జరిగిన జాతరకు హాజరై సమ్మక్క సారక్క దేవతలను దర్శించుకున్న మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ ముంజల బిక్షపతి గౌడ్ అనంతరం ఆయన మాట్లాడుతూ సమ్మక్క సారక్క చిన్న జాతరలకు కూడా ప్రభుత్వం నిధులు కేటాయించాలని ముంజల బిక్షపతిఅన్నారు గత కొన్ని సంవత్సరాల నుండి చిన్న జాతరలను ఆదివాసుల జాతరను ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నారు ఇకనైనా ఆదివాసుల జాతరను అభివ ృద్ధి పరచాలని నిధులు కేటాయించాలని ముంజల బిక్షపతిఅన్నారు ములుగు జిల్లాకు సమ్మక్క సారక్క వనదేవతల పేర్లు పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని ఇన్ని రోజుల నుంచి డిమాండ్ చేస్తున్నాను సమ్మక్క సారక్క జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్పించాలని మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు బిక్షపతి వెంట సమ్మక్క సారక్క దేవతలను దర్శించుకున్న వారు తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింత క ృష? తుడుం దెబ్బ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు తాటి హనుమంతు మద్యపాన నిషేధ పోరాట సమితి అధ్యక్షులు సంతోష్ హెూమ పూర? గుట్ట మీది ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండె మీది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ముందస్తు జాగ్రత్తల ద్వారా అగ్ని ప్రమాదాలను నివారించవచ్చు





**సీపీ సుధీర్ బాబు ఐపీఎస్**

**సత్వర స్పందన ద్వారా నష్టతీవ్రతను తగ్గించవచ్చు**

**అధికారులు మరియు సిబ్బంది విపత్తు నిర్వహణ విధానాల మీద సంపూర? అవగాహన కలిగి ఉండాలి**

**మల్కాజ్గిరి పల్లె వెలుగు ఫిబ్రవరి 07:** ఇటీవల తరచుగా అగ్ని ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో విపత్తు నిర్వహణ కొరకు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు మరియు నష్ట నివారణ కొరకు తీసుకోవాల్సిన అత్యవసర చర్యల గురించి అవగాహనా కల్పించారు. అందులో భాగంగా కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ రాచకొండ కార్యాలయంలో రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసిపిలు మరియు కమిషనరేట్ పరిధిలోని అందరు అధికారులతో వీడియో కానారేన్స్ ద్వారా విపత్తు నిర్వహణ చర్యల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ పెట్రోలియం సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ విపత్తు నిర్వహణ బ ృంద ప్రతినిధులు తాము పాటించే విపత్తు నిర్వహణ విధానాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలు అనేవి ఆకస్మాత్తుగా సంభవించేవని, సరైన అవగాహన లేకపోవడం వల్ల ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా జరిగే ప్రాణనష్టం మరియు ఆస్తినష్టం అత్యధికంగా ఉంటుందని పేర్కొన్నారు. కర్మాగారాల్లో, పారిశ్రామిక వాడల్లో అకస్మాత్తుగా జరిగే అగ్నిప్రమాదాలను అదుపు చేయడంలో సరైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల మరియు విపత్తు నిర్వహణ బ ృందాలకు సత్వరమే సమాచారం అందించకపోవడం వల్ల నష్టం మరింతగా పెరుగుతోందని తెలిపారు. పారిశ్రామిక వాడల్లో జరిగే బాయిలర్ పేలుళ్ల వల్ల సమీప కర్మాగారాలకు మంటలు అంటుకోవటంతో ప్రాణనష్టం, ఆస్థినష్టం అధికంగా జరుగుతోందని అన్నారు. పెట్రోలియం కర్మాగారాల్లో జరిగే ప్రమాదాలు మరియు పెట్రోలియం ఉత్పత్తులను ట్యాంకర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు సరఫరా చేసే సమయంలో జరిగే రోడ్ల ప్రమాదాలలో సంభవించే అకస్మాత్తు భారీ అగ్నిప్రమాదాల వల్ల సామాన్య ప్రజల వాహనాలు మంటల్లో చిక్కుకోవడంతో పాటు భారీస్థాయిలో ట్రాఫిక్ జామ్ వంటి పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. సంఘటనా స్థలానికి వీలైనంత తక్కువ సమయంలో చేరుకోవడం ద్వారా ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చని కాబట్టి అధికారుల స్పందన వేగంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో అత్యవసర విపత్తు నిర్వహణలో పాల్గొనే సిబ్బంది తగిన జాగ్రత్తలు మరియు శిక్షణ తీసుకోకపోవడం వల్ల వారు కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉందని కాబట్టి వారు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. విపత్తు నిర్వహణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అందరూ అవగాహన పెంచుకోవాలని, అధికారులు తమ సిబ్బందికి ఎప్పటికప్పుడు అంతర్గత శిక్షణ కార్యక్రమాల ద్వారా శిక్షణ ఇవ్వాలని సూచించారు. పెట్రోలింగ్ వాహనాల్లో విపత్తు నిర్వహణ కిట్లను అందుబాటులో ఉంచాలని, విపత్తు నిర్వహణ మరియు అగ్ని మాపక సేవల శాఖ ద్వారా రాచకొండ పరిధిలో నివాస గ ృహాలు, పరిశ్రమలు, పాఠశాలలు, గోదాములు, షాపింగ్ కాంప్లెక్స్ లు మరియు ఇతర ప్రదేశాల్లో అకస్మాత్తుగా సంభవించే అగ్ని ప్రమాదాలను నివారించడానికి అవగాహన కార్యక్రమాలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి విపత్తు నిర్వహణ ప్రమాణాల ప్రకారం జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి అగ్ని ప్రమాదం జరిగినా తక్షణమే 101 టోల్ ఫ్రీ నంబర్ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ మల్కాజ్గిరి పద్మజ ఐపిఎస్, డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర ఐపిఎస్, డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, డిసిపి ఎస్ఓటి 1 రమణారెడ్డి, ఎస్బి డిసిపి నరసింహారెడ్డి, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్, డిసిపి అడ్మిన్ ఇందిర, అదనపు డీసీపీ అడ్మిన్ శివకుమార్, ఏసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్, ఏసిపి సి.సి.ఆర్.బి రమేష్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ సంకల్ప్ పాఠశాలలో ఘనంగా ముగిసిన స్పెక్టాక్యులర్ స్పోర్ట్స్ గాలా 2025

## విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తీసుకొచ్చిన క్రీడా సంబరాలు

**ముఖ్య అతిథిగా ఐశ్వర్య రెడ్డి, చైర్మన్ సుధాకర్ సర్ హాజరు**

**వివిధ క్రీడాపోటీలు, ర్యాలీలు, వినోదాత్మక కార్యక్రమాలతో సందడి**




నంద్యాల పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ నందు గల శ్రీ సంకల్ప్ పాఠశాల నందు స్పెక్టాక్యులర్ స్పోర్ట్స్ గాల కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా, %ఙ. ు ా% ఐశ్వర్యా రెడ్డి గారు శ్రీ సంకల్ప్ విద్యా సంస్థల అధినేత శ్రీ సుధాకర్ సర్ గారు వారి సతీమణి రమ్యా రెడ్డి గారు. ప్రిన్సిపల్ గారు పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. చైర్మన్ సార్ గారి ఆధ్వర్యంలో ర్యాలీతో స్కేటింగ్,డ్రమ్స్ లతో విద్యార్థులు బాలాజీ కాంప్లెక్స్ నుండి సంకల్ప్ పాఠశాల వరకు ర్యాలీ ని నిర్వహిస్తూ ముఖ్య అతిథి %ఙ. ు. ా% కుమారి ఐశ్వర్య రెడ్డి గారిని స్వాగత సత్కారాలతో ఆహ్వానించారు. కార్యక్రమంలో మొదటగా జ్యోతి ప్రజ్వలన గాంచి, ముఖ్య అతిథి జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేయగా, చైర్మన్ శ్రీ సుధాకర్ సర్ గారు వారి సతీమణి శ్రీమతి రమ్యా రెడ్డి గారు, ప్రిన్సిపాల్ గారు, విద్యార్థుల ప్రత్యేక విభాగల పతాకాలను ఆవిష్కరించారు. తదనంతరము ముఖ్య అతిథి ఐశ్వర్యా రెడ్డి గారు మాట్లాడుతూ... విద్యార్థుల శారీరక మానసిక ద ృఢత్వానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని, క్రీడలకు ప్రాధాన్యం ఇచ్చే విద్యాలయాలు ఈ మధ్యకాలంలో చాలా అరుదుగా కనిపిస్తున్నాయని, కానీ ఈ పాఠశాలను చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని, క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వడం,విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించడమే కాక ప్రత్యేక స్పోర్ట్స్ గాలా నిర్వహించడం చూస్తుంటే... నాకు చిన్నప్పుడు ఇలాంటి పాఠశాల వాతావరణం ఉండి వుంటే ఎంత బాగుండేదో! అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. చైర్మన్ శ్రీ సుధాకర్ సర్ గారు మాట్లాడుతూ... ఆటలంటే ఓటమి గెలుపే కాదు, సహ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారి గెలుపుని సహితం తాము ఆనందంగా స్వీకరించాలని తెలిపారు...

**పాఠశాల ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ...** మా పాఠశాలలో అదుతే క్రీడా ప్రాంగణంతో పాటు అనేక క్రీడా సదుపాయాలు అందించిన చైర్మన్ శ్రీ సుధాకర్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు. తదుపరి కార్యక్రమంలో భాగంగా... చిన్నారులకి... వారి తల్లిదండ్రులకి.. వివిధ ఆటలపోటీలను నిర్వహించి..అందులో గెలుపొందిన వారికి బహుమతులను బహుకరించారు..

క్రీడలకు సంబంధించిన న ృత్య ప్రదర్శనలతో చిన్నారులు చూపరులను ఆకట్టుకున్నారు.. పాఠశాల ప్రాంగణమంతా క్రీడా విభాగానికి సంబంధించిన చిత్రాలతో కనువిందు చేసింది...

ఉన్నత తరగతుల విద్యార్థులకు ప్రత్యేక క్రీడా పోటీలను (ఖో ఖో, కబ్బడి , త్రోబాల్, క్రికెట్) నిర్వహించారు... అందులో విజేతలైన విద్యార్థులకు ప్రతి విభాగములోనూ ప్రథమ, ద్వితీయ, త ృతీయ, బహుమతులను శ్రీ చైర్మన్ సర్ గారి చేతుల మీదుగా ప్రధానం చేసారు... ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మధ్య వినోదాత్మకమైన క్రీడాపోటీలను నిర్వంచి... ఆనందోత్సవాలతో జరుపుకున్నారు... ఈ కార్యక్రమాన్ని విజయంవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా.. యాజమాన్యం వారు ధన్యవాదములు తెలిపారు...




# మంగళగిరి ఎయిమ్స్ అభివ ృద్ధికి పూర్తి సహకారాన్ని అందిస్తాం

**ఎయిమ్స్ డైరెక్టర్ కు వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్**

**అమరావతి, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 7:పల్లె వెలుగు**

ప్రతిష్టాత్మక మంగళగిరి ఎయిమ్స్‌ను దేశంలోనే అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలందిస్తుందని తనను కలిసిన నూతన ఎయిమ్స్ డైరెక్టర్ ఆచార్య అహంతేమ్ శాంతాసింగ్ కు వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. శుక్రవారంనాడు వెలగపూడి ఎపి సచివాలయంలో మంత్రిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భౌగోళికంగా మంగళగిరిలోని సుందరమైన, ఆహ్లాదభరితమైన కొండల నడుమ ఎయిమ్స్ ను కేంద్రప్రభుత్వం నెలకొల్పిందన్నారు. 2018లో ప్రారంభమైన దీనికి గత ప్రభుత్వ హయాంలో మంచి నీటి సౌకర్యాన్ని కూడా కల్పించలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ సమస్యను పరిష్కరించిందని, అలాగే ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరాను కూడా కల్పించిందన్నారు. 183 ఎకరాల్లో ఏర్పాటైన ఎయిమ్స్ లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు స్థలం లేనందున, కొలనుకొండలో 10 ఎకరాల స్థలాన్ని మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు ఇటీవలే ఆదేశాలిచ్చారన్నారు. త్వరితగతిన ట్రామాకేర్ సెంటర్‌ను నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని, అలాగే 965 పడకల ఆసుపత్రిగా మంజూరైన ఎయిమ్స్ లో ప్రస్తుతం 650 పడకలున్నాయని, విస్తరణకు తగు చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ శాంతాసింగ్‌కు ఈ సందర్భంగా మంత్రి సూచించారు. మంగళగిరి ఎయిమ్స్ అభివ ృద్ధికి భవిష్యత్తులో అన్ని విధాలా సహకరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.



## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవియన్స్ డే నిర్వహణ....

**నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్**



**నంద్యాల ప్రతినిధి:- ఫిబ్రవరి 7 పల్లె వెలుగు** పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు ఈ రోజు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న 10 మంది పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీ కి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపు తామని సిబ్బందికి భరోసా కల్పించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కరానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిరభ్యంగా తెలియజేసుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. విధినిర్వహణలో సిబ్బంది సతమత పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియచేసినారు.

# నేటి నుంచి మూడు రోజులపాటు.. సూఫీ సెహెన్షా హుజూర్ హజరత్ బాబా ఖాదర్ వలీ 66 వ ఉరుసు సుగంధ సుమహోత్సవాలు..

## వేలాదిగా తరలి రానున్న భక్తజనం..
## ఏర్పాట్లు పూర్తి : ధర్మకర్త ఎండీ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ..

**విజయనగరం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 7 పల్లె వెలుగు** సూఫీ సెహెన్షా హుజూర్ హజరత్ ఖాదర్ బాబా పవిత్ర దర్గా క్షేత్రం జాతీయ సమైక్యతకు తార్కాణంగా నిలుస్తోంది. కుల, మత, వర?, వర్గాలకు అతీతంగా ఖాదర్ షా ఉరుసు మహోత్సవాలు ప్రతీ ఏటా అత్యంత ఘనంగా జరుగుతున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు తరలి వస్తుంటారు. విశ్వ శాంతి దూతగా సూఫీ పరంపర విశ్వవిఖ్యాత వారసుడుగా హుజూర్ హజరత్ సయ్యద్ బాబా ఖాదర్ అవులియా వారిని భక్తులు కలియుగ దైవంగా విశ్వసిస్తుంటారు. ఆ మహనీయుని 66 వ ఉరుసు సుగంధ సుమహోత్సవాలు నేటి నుంచి మూడు రోజుల పాటు జరగనున్నాయి. దర్గా దర్బార్ ను అభివృద్ధి చేసిన అతావుల్లా బాబా.. నాటి నుంచి ప్రతీ ఏటా బాబా వారికి సుగంధ మహోత్సవాలను నిర్వహిస్తూ వస్తున్నారు. ఖాదర్ బాబా వారి ప్రియశిష్యులైన హజరత్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా (చీమలపాడు బాబా) వారు ఖాదర్ బాబా దర్గాను, దర్బార్ ను అభివృద్ధి చేయడంతో పాటు ఆరున్నర దశాబ్దాలుగా ఖాదర్ షా వారు ప్రారంభించిన దివ్యన్న సమారాధన ను నిర్విరామంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఉరుసు మహోత్సవాల సమయంలో లక్షలాది మందికి అన్న సమారాధన ద్వారా బాబా ప్రసాదాన్ని అందిస్తూ వచ్చారు.



అతావుల్లా బాబా సూఫీ పరంపరలో ఆయన పెద్ద కుమారుడు మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ చేమలపాడు పీఠాదిపతిగా, ఆయన మూడో కుమారుడు, సామాజిక సేవకుడైనటువంటి డాక్టర్ ఎండీ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబు విజయనగరం ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ నకు ధర్మకర్తగా వ్యవహరిస్తున్నారు. ఖలీల్ బాబు నేతృత్వంలో హుజూర్ హజరత్ ఖాదర్ బాబా వారి 66 వ ఉరుసు మహోత్సవాలు శనివారం ప్రారంభమై మూడు రోజుల పాటు అత్యంత ఘనంగా జరగనున్నాయి. దేశ విదేశాలతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది కుల, మత, పేద, ధనిక వర్గాలకు, ప్రాంతాలకు అతీతంగా తరలి రావడంతో ఖాదర్ బాబా ఉరుసు ఉత్సవాలు జాతీయ సమైక్యతకు తార్కాణంగా నిలుస్తున్నాయి. భక్తుల సౌకర్యార్థం వసతి, భోజన, తాగునీరు, శానిటేషన్ వంటి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్టు ఖలీల్ బాబు తెలిపారు.

**ఉరుసు కార్యక్రమాల వివరాలు:** శనివారం ఉదయం 6 గంటలకు పవిత్ర ఖురాన్ షరీఫ్ పఠనంతో ఉరుస్ మహోత్సవం ప్రారంభమౌతుందని చెప్పారు. అనంతరం జెండా మహోత్సవం, చాదర్ సమర్పణ నిర్వహిస్తామన్నారు. అదేవిదంగా రెండో రోజు ఆదివారం ఉదయం పవిత్ర ఖురాన్ షరీఫ్ పఠనంతో పాటు ఉదయం పది గంటలకు నషాన్, చాదర్, సందల్ షరీఫ్ లతో, ఫకీర్ మేళా ఖవ్వాలీలతో దర్బార్ షరీఫ్ నుంచి ఖాదర్ బాబా వారి భారీ ఊరేగింపు జరుగుతుందని ఖలీల్ బాబు తెలిపారు. మూడో రోజు సోమవారం ఖురాన్ షరీఫ్ పఠనం, చాదర్ సమర్పణ, దస్తార్ బందీ, భక్తులకు తబరుక్ ప్రసాదాల పంపిణీ, సలామ్ ఖుల్ షరీఫ్ తో ఉరుస్ సమాప్తం అవుతుందన్నారు. మంగళవారం నుంచి గురువారం వరకు మూడు రోజులు పాటు సూఫీ పీఠాధిపతి హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా వారి అధ్యాత్మిక వారసుడు, సజ్జాద నషీన్ ముహమ్మద్ ఖాజా మోహియుద్దీన్ షా ఖాదరి వారి అనుదిన దివ్య సందేశం ఉంటుందని తెలిపారు. ఈ ఉరుస్ మహోత్సవంకి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని నలుమూలలతో పాటు దేశంలోని అనేక రాష్ట్రాల నుంచి ఖాదర్ బాబా వారి ప్రేమికులు, అశేష భక్తులు తరలి వస్తారని అన్నారు. భక్తులకు అవసరమైన అన్ని రకాలైన వసతి ఏర్పాట్లు చేశామని, ఈ సందర్భంగా మూడు రోజుల పాటు మహా దివ్య అన్న సమారాధన ఘనంగా, నిర్విరామంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

# ఉచితంగా మెడికల్ క్యాంపు వైద్య చికిత్సలు, పరీక్షలు






**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పల్లె వెలుగు ఫిబ్రవరి 07:** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటాయని తద్వారా వ్యవస్థ అంతా ఆరోగ్యంగా ఉంటుందని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికాగుప్తా అన్నారు. శుక్రవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రోమ్ము, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ పై నిర్వహించిన హెల్త్ క్యాం పుకు అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, విజయేందర్ రెడ్డి లు హజరయ్యారు. ఈ క్యాంపుకు హజరైన అదనపు కలెక్టర్లకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిరఘునాథ స్వామి పుష్పాలు అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాధికా గుప్తా మాట్లాడుతూ మెడికల్ డిపార్ట్ మెంట్ వారు మెడికల్ క్యాంపు ఉచి తంగా వైద్య చికిత్సలు, పరీక్షలు అందించడం ఎంతో హార్షనీయమని అన్నారు. కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది అందరుఈ క్యాంపును సద్వినియోగం చేసుకొని అవసరమైన పరిక్షలు అన్ని చేయించు కోవాలని సూచించారు. మహిళ ఉద్యోగులు ఇంటి పనులు, కార్యాలయ విధులలో నిమగ్నమై తమ ఆరోగ్యం పట్ల కొంత నిర్లక్ష్యం వహిస్తారని, ముఖ్యంగా వారి కోసంఈ మెడికల్ క్యాంపు ఎంతో ఉపయోగకరమన్నారు. మహిళ ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టితో రోమ్ము, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఎంతో ఖరీదుతో కూడుకున్నవైనప్పటికి వైద్య శాఖ వారు మహిళ ఉద్యోగులకు ఈ పరీక్షలు ఉచితంగా నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ క్యాంపును కలెక్టరేట్ సిబ్బంది అందరు వినియోగించుకొని తమ ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించాలని సూచించారు. మెడికల్ క్యాంపులో అధిక సంఖ్యలో సిబ్బంది అధికారులు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్లు రక్త పరీక్షలు, బిపి పరీక్షలు చేయించుకున్నార అనంతరం జిల్లా వైద్య శాఖాధికారి రఘునాథస్వామి మాట్లాడు తూఈ ఉచిత మెడికల్ క్యాంపులో జనరల్ ఫిజిషియన్, గైనకాలజీ, డెర్మాటలజీ, డెంటల్,రేడియాలజీ విభాగాలు అందు బాటులో ఉన్నాయన్నారు. గ్రాన్యుల్స్ ఇండియా లిమిటెడ్, స్వతవ క్యాన్సర్ కేర్ వారి భాగస్వామ్యంతో ఈ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో 224 మంది ఉద్యోగులు పాల్గొనగా, 448రక్త నమునాలు తీసుకున్నామన్నారు. 61 మందికి సర్వైకల్, 124 మందికి ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ మెడికల్ క్యాంపులో డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, డాక్టర్లు, మెడికల్ సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదర్ రాజనర్సింహ్మాను కలసిన కాంగ్రేస్ నాయకులు



**హైదరాబాద్ పల్లె వెలుగు ఫిబ్రవరి 07:** ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దమోదర్రాజనర్సింహ్మా చేసిన కృషి వెలకట్టలేనిదని కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకుడు పాలగొని శ్రవణ్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి మంత్రి దామోదర్ రాజనర్సింహ్మాను మంత్రుల నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా శ్రవణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉపముఖ్యమంత్రిగా పని చేసిన రాజనర్సింహ్మా ఎస్సీఎస్టీ సబ్ ప్లాన్ తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ హెచ్.పీ కాలనీ డివిజన్ కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ దినేష్, అమీద్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**కల్వకుర్తి పల్లె వెలుగు ఫిబ్రవరి 07: బ్యూరో** చెరుకూరు గ్రామంలో మృతిచెందిన శంకర్ జి కుటుంబాన్ని పరమశించి కుటుంబ సభ్యులకు 6000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపిటిసి భీమయ్య గౌడ్ మాజీ ఉపసర్పంచ్ నరసింహ ముదిరాజ్ మైసయ్య చెన్నారం సత్యం ఎండి అలీలుద్దీన్ లాలయ్య రామరాజు కొండల్. తదితరులు పాల్గొన్నారు



## డోన్ పట్టణంలో పట్టపగలే దొంగలు హల్చల్



**పల్లె వెలుగు ఫిబ్రవరి 07** డోన్ పట్టణలో పట్టపగలే దొంగ ల హల్ చల్ పోలీసులకు పట్టపగలే సవాళ్లు విసురుతున్న దొంగలు సీసీ కెమెరాల కేబుల్ లను తొలగించి మరీ దొంగతనం చేసేందుకు ప్రయత్నం చేస్తున్న దొంగలు దొంగతనం చేసి తమకేమీ తెలియదు అంటూ జనంలో కలిసిపోతున్న దొంగలు డోన్ పట్టణంలోని రాజ్ థియేటర్ లోని సెల్లార్లో తెలివిగా దొంగతనం చేసిన దొంగ.

## మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ని ఘనంగా సన్మానించిన ఈడబ్ల్యూఎస్ కాలనీవాసులు



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా పల్లె వెలుగు ఫిబ్రవరి 07:** ఘట్కేసర్ మున్సిపల్ బాలాజీ నగర్ లో ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ్ రెడ్డి నివాసం వద్ద ఈడబ్ల్యూఎస్ కాలని వాసులు ఐదు సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసుకున్న సందరరేగా 9వ వార్డ్ కు మరియు ఘట్కేసర్ కి చేసిన సేవలను గుర్తుంచి,కేక్ కట్ చేయించి సన్మానించడం జరిగింది. ఈ సందరరేగా ఘట్కేసర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి మాట్లాడుతూ కాలిని లో ఏ సమస్య వచ్చినా తాను ముందు ఉండి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పుకొచ్చారు. అదేవిధంగా 9 వ వార్డ్ ప్రజలు నా మీద నమ్మకం పెట్టుకొని నాకు ఓటు వేసి గెలిపించినందుకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్బాగోని నాగరాజు,విరీష్,నజీర్,బండారి రాందాస్,లక్ష్మయ్య,నర పోచయ్య, వెంకటేష్, నరేష్,అడిల్,శివ,సదా సాయి,వేణు,గణేష్,కృషా?,ప్రవీణ్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి : మంత్రి సీతక్క

### కాంగ్రెస్ పార్టీ నిబంధనలకు లోబడి పనిచేయండి
### నాయకులకు కార్యకర్తలకు ఏ విధమైన విభేదాలు ఉన్నా నా దృష్టికి తీసుకురావాలి. పంచాయతీరాజ్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి సీతక్క

**ములుగు జిల్లా బ్యూరో : ఫిబ్రవరి 7 పల్లె వెలుగు** రాష్ట్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసి సత్తా చాటాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామాణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని నర్సాపురం బోరు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ములుగు జిల్లా అభివృద్ధి వెనకపడిందని ,కాంగ్రెస్ ప్రజాపాలనలో అభివృద్ధి చేసుకునేందుకు తాను ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలైన 6 గ్యారంటీలతో పాటు, సమగ్ర కుల గణనతో పాటు 50 రోజుల పాటు ఇంటింటి సర్వేలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి 4 పథకాలను అమలు చేసిన విషయాలను నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. పదేళ్లు పాలనకు దూరంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరో 4 ఏళ్ల పాటు కష్టపడి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కార్యకర్తల పనితీరును బేరీజు వేసుకుని వారికి అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం కల్పించనున్నట్లు తెలిపారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో లీడర్లకు ,క్యాడర్ కు పొసగడం లేదనే రిపోర్టు తన వద్ద ఉందని, కలహాలు మాని కలిసి మెలిసి పని చేయాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత వచ్చిన అభివృద్ధి పనులను కొందరు పార్టీ ఎదుగుదలతో సంబంధంలేని నాయకులు మంత్రి పేరు చెప్పి పనులను అమ్ముకునప్నారని జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, మంగపేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ మంత్రి దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి జిల్లా అధ్యక్షుడి సమక్షంలో సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు ఆదిలాబాద్ నుండి ములుగు వరకు గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా తన శాఖ ద్వారా అధిక నిధులు కేటాయించి గ్రామాల సమగ్ర అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ గ్రామాల అభివృద్ధి చేపట్టేందుకు ఇప్పటికే 30 కోట్ల నిధులు కేటాయించామని, అందులో భాగంగా మంగపేటకు రూ. 4.50 కోట్లతో నివేదికలు తయారు చేసి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కల్యాణి, గుమ్మడి సోమయ్య, మాజీ జెడ్పీటీసీ వైకుంఠం, సీనియర్ నాయకులు పూజరి సురేందర్, అయ్యోరి యానయ్య, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, చాద మల్లయ్య, సయ్యద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com